APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 21- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 26 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ 2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

### రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ ఎవరి కోసం?

## ట్రిపుల్ ఆర్ దారి మళ్లినట్లు?

**అలైన్‌మెంట్ మారిందన్న అనుమానాలతో రైతుల్లో ఆగ్రహం?**

- కొందరిప్రయోజనంకోసం అలైన్‌మెంట్ మార్చారని కేటీఆర్ ఆరోపణలు?
- ఓ ఫార్మా కంపెనీ కోసం అలైన్‌మెంట్ మార్చారని స్థానికుల విమర్శలు?
- తాము ఆర్‌ఆర్‌ఆర్‌కు భూములు ఇవ్వలేమని రైతుల ఆందోళనలు?
- నార్త్ అలైన్‌మెంట్ మార్చాలని రైతులు ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా?
- ఓ ఫార్మా కంపెనీ కోసం అలైన్‌మెంట్ మార్చారనేది స్థానికుల ఆరోపణ?
- మార్కెట్ రేటుప్రకారం భూములకు పరిహారంకోసం రైతుల అభ్యర్థన



**చెన్నూరి అన్వేషి**
**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మారిందన్న అనుమానాలు రైతుల్లో ఆగ్రహాన్ని కలిగిస్తున్నాయి. తొలుత 180 ఎకరాలు సేకరించేందుకు ప్రతిపాదనలు చేయగా అది ఏకంగా 230 ఎకరాలకు పెరగడం అనుమానాలకు దారి తీస్తున్నది. అధికారులు మాత్రం అలైన్‌మెంట్ మార్పు ఏమీ లేదని కొట్టిపారేస్తున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం అలైన్ మెంట్ మార్చారనే విపక్షాలు ఆరోపణలు చేస్తు న్నాయి. మరో వైపు ఆర్‌ఆర్‌ఆర్ కు తమ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు ఆందోళనబాట పట్టారు. తప్పనిసరి పరిస్థితుల్లో తమ భూములు ఇవ్వాల్సివస్తే మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలనేది రైతుల డిమాండ్ చేస్తున్నారు. ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మారిందన్నఆరోపణలను అధికారులు కొట్టిపారేస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ కోసం తొలుత చౌటుప్పల్ మండలంలో 180 ఎకరాల భూమిని సేకరించాలని ప్రతిపాదించారు. అయితే ఇప్పుడు అది 230 ఎకరాలకు చేరడం వివాదానికి కేంద్ర బిందువుగా ఉన్నది. ఇందులో పలు రాజకీయ కారణాలు ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాణిజ్యపరంగా డెవలప్ చేయడం, డంబుల్ ఆకారంలో రోడ్డును నిర్మించాల్సి రావడంతో ఎక్కువ భూమిని సేకరించాల్సి వస్తోందని అధికారులు చెబుతున్నారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ట్రిపుల్‌ఆర్ ఉండాలన్న విధాన నిర్ణయాన్ని రైతులు గుర్తు చేస్తున్నారు. అలాంటప్పుడు చౌటుప్పల్ మండలంలో ఉన్న ఓ ప్రముఖ ఫార్మా కంపెనీకి అవతల వైపు నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వెళ్లాలనేది రైతుల డిమాండ్. ఒక ప్రతిపాదనలో ఒక ఫార్మా కంపెనీ మీదుగానే రోడ్డు వెళ్లేది. అయితే కారణాలు ఏవో కానీ ఆ ఫార్మా




మిగతా 2వ పేజీలో..



## వీసాలపై విషం!

### భారతీయులపై ట్రంప్ మరో పిడుగు

- హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు
- ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
- వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
- నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
- ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్

2 లో..






విదేశాలపై ఆధారపడడమే

## పెద్ద తప్పు

- ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

2 లో..



12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత 2 లో..



### ఐదేళ్లలో కోటిమంది మహిళలను

## కోటీశ్వరులను చేస్తాం

- అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
- ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో భరోసా
- వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
- మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్- నీలగిరివార్త:**

మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు



మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు చెల్లించిందని, 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందించామన్నారు. 41వేల రేషన్‌కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి స్పష్టం చేశారు.

### కాళేశ్వరం కెసిఆర్‌కు

## ఎటిఎం అన్నారు

- అలా అన్నవారే విచారణ చేటపట్టం లేదు
- సిబిఐకి అప్పగించినా పట్టింపు లేని కేంద్రం
- మరోమారు విమర్శలు గుప్పించిన మధుయాష్కీ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాళేశ్వరంపై కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ మరోమారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీంతో బీజేపీ–బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మి దేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయివచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపైమాట్లాడటం విడ్డూరంగాఉందని, పదేళ్లుబడుగులను దోచిన కవిత.. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?' అని యాష్కీ ప్రశ్నించారు.

### యువతను, దేశ భవిష్యత్‌ను

## మోదీ గాలికొదిలేశారు!

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ధ్వజం
- ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధాని దిగ్గజమని విమర్శలు
- యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆవేదన
- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్- నీలగిరివార్త :**

యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటి రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్–మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా,



జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ–పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నా రు.

### ఓట్ల చోరీకి.. బోగస్

## ఓట్లకు తేడా తెలియదు



- శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య
- రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- రేవంత్‌కు కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని టీబీజేపీ చీఫ్ ఎద్దేవా

**హైదరాబాద్- నీలగిరివార్త:**

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రంపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామచందర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాట కాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్లచోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీదమాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది.రిపోర్ట్ ఆధారంగానే పీసీఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయనాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టెర్రరిజం, లెఫ్ట్ టెర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్ట్‌లతో చర్చలు అనేకసార్లు జరిగాయి. కానీ హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది.అని అన్నారు.



## వీసా రుసుము పెంపుతో తీవ్ర నష్టం

- అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
- తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం
- కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు

2 లో..

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

- కొత్త పార్టీపైనా ఇప్పడే నిర్ణయం తీసుకోలే
- ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా
- ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సిందే
- లేదంటే సుప్రీంకోర్టుకు వెళ్తాం
- రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్- నీలగిరివార్త:**

సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతోమాట్లాడుతూ ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డీఎస్ తుమ్మిళ్ల, పాలమూరు– రంగారెడ్డి పూర్తి చేసుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా –ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని.. ఆమోదించాలని ఛైర్మన్‌ను కోరాననిచెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీనుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలోబతుకమ్మ వేడుకల్లో పాల్గొంటా



నని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నారేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు.

నీలగిరి వార్త

ఆదివారం
21-09-2025

# తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక

**మహిళలకు బతుకమ్మశుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్**

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)



తెలంగాణ అస్తిత్వానికీ,సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాం క్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సాంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటు తున్నదనీ అన్నారు.ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామని అన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కేసీఆర్ ప్రార్థించారు.

# తెలంగాణలో 9పార్టీలు రద్దు

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)




తెలంగాణలో 9 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం రద్దు చేసిం ది. రాష్ట్రంలో నమోదైన 9 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను రద్దు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డితెలిపారు. చట్టపరమైన నిబంధనలు పాటించకపోవడంతో డీలిస్టింగ్ చేసి నట్లు ఆయన పేర్కొన్నారు. రద్దయిన పార్టీల్లో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా బీసీ ఓబీసీ పార్టీ, బీసీ భారత దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, లోక్ సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఉన్నాయి.



# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

- అదే మనకు అతిపెద్ద శత్రువు
- విదేశాలపై ఎంత ఆధారపడితే అంత విఫలమవుతాం
- ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

గాంధీనగర్- నీలగిరివార్త :

హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దర ఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణ యంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడ టమే అన్నింటికన్నా పెద్ద శత్రువని పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటి నుంచో చెబుతున్నానన్నారు.ఈ సందర్భంగా మోదీ మాట్లా డుతూ 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది.మనమంతా కలిసి భారత్‌ను ప్రపం చంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమా నంతో బతుకుదాం.140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని శనివారం గుజరాత్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు.

# వీసా రుసుము పెంపుతో తీవ్ర నష్టం

- కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు

హైదరాబాద్- నీలగిరివార్త :

హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్ర-నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపో వాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమిటెన్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని అన్నారు.

# 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టు బడింది. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. చెక్ఇన్ లగేజీని పరిశీలించగా 6కిలోల హైడ్రోపోనిక్ గంజాయి, మిస్సింగ్ లగేజీలో మరో 6 కిలోల గంజాయి బయట పడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు విలువ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఆయిల్‌ఫామ్ రైతులకు మహర్దశ

- దేశంలోనే తొలిసారి అత్యాధునిక టెక్నాలజీతో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం
- ఫ్యాక్టరీలో ట్రయల్ రన్ విజయవంతం
- సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్‌తో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ
- ఆయిల్‌ఫామ్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుంది
- త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం : మంత్రి తుమ్మల



హైద్రాబాద్ - నీలగిరివార్త:

నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ తో ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.శనివారం నాడు అధికారులతో కలసి సిద్దిపేట జిల్లా నర్మేట్ట లో ఆయిల్ ఫెడ్ 300 కోట్లతో నిర్మాణం చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించారు.ట్రయల్ రన్ విజయ వంతం కావడంతో అధికారులను సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామని, దేశంలోనే తొలి సారిగా అత్యాధునిక టెక్నాలజీ తో ఫ్యాక్టరీ నిర్మాణం చేసినట్లు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు తో దీర్ఘకాలిక లాభాలు ఉంటాయని,అంతర పంటల సాగుతో అదనపు లాభాలు రైతులకు లభిస్తాయని తెలిపారు.దేశంలోనే ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుందనీ మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రం ఆర్థిక భారం పడిన సరే రైతులకు లాభం జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష కి అనుగుణంగా నిర్మాణం పూరయ్యిందన్నారు.ఇక్కడ కాయ నుంచే కాకుండా, విత్తనాల నుంచి కూడా ఆయిల్ తీసే విధానం కూడా ఉందన్నారు.ఫ్యాక్టరీ కి కావలసిన విద్యుత్తుని, ఆయిల్ ఉత్పత్తిలో వెలువడే వ్యర్థాలతో ఇక్కడే తయారు చేయడం జరుగుతుందనీ తెలిపారు.

స్థానిక రైతులతో మాట్లాడిన మంత్రి వారి సమస్యలు, సాగు చేసే విధానం అడిగి తెలుసుకున్నారు.రైతులకు ట్రాన్స్ పోర్టు చార్జీలు చెల్లింపు లో జాప్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా స్పందించిన మంత్రి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయిల్ ఫామ్ పంట సాగు ఇంకా ఎక్కువ పెరిగేలా శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సరైన సమయంలో సరైన ఎరువులు వాడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట దిగుబడికి వచ్చేలోపు అంతర పంటగా కోకో,జాజి,మెకడామియం, మునగ లాంటి పంటలు వేసుకోవడం వల్ల రైతులకు అదనంగా లాభం చేకూరుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. పాత రకం పంటలైన వరి, మొక్కజొన్న, ప్రత్తి , మిరప లాంటి పంటలకి ప్రకృతి విపత్తులు వల్ల పంట నష్టం,మరియు పంటని అమ్ముకోవడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఆయిల్ ఫామ్ పంట రైతు ఇంటి వద్ద నుంచే నిర్ణిత ధరతో నేరుగా అమ్ముకోవచ్చని, దానికి సంబంధించిన డబ్బులు కూడా 3 రోజుల్లోనే రైతు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. ప్రస్తుతం 19107 రూపాయలు ఉన్న ఉన్న ధర, త్వరలో 20000 గా అవ్వాలని, రైతులు అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. గెల సైజు పెద్దగా, ఆకు సైజు చిన్నగా ఉండేలా మేలురకం మొక్కలని



ఎంత ఖర్చు అయిన రైతులకి అందించి పంట సాగు,మరియు దిగుబడి పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఫ్యాక్టరీలో మిగిలి ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

# వీసాలపై విషం!

- హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు
- ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
- రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
- నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
- ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన హోవర్డ్

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించు కోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీ యులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉం టారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశిం చారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధా రణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమె రికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణం గా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్ల రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు.



# చీఫ్ జస్టిస్‌తో సిఎం భేటీ

**కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ**

**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్‌సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఎసిఆర్ హెచ్ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి.సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.

# ఎవరి కోసం? ట్రిపుల్ ఆర్ దారి మళ్లినట్లు?

మొదటిపేజీ తరువాయి..

కంపెనీ బయట నుంచి అలైన్‌మెంట్ ప్రతిపాదించారు. దీనికి రాజకీయ కారణాలున్నాయనేది స్థానిక రైతుల ఆరోపణ. మరో వైపు సంస్థాన్ నారాయణపురం మండలం లో కూడా ఇలానే ప్రతిపాదనలు వచ్చాయంటున్నారు.ఇదే మండలం లోని సర్వేల్ గ్రామానికి తొలుత నాలుగు కి.మీ. దూరంలో రోడ్డు ప్రతిపాదించారు. అది చివరికి రెండు కి.మీ. దూరానికి పరిమితమైంది. అయితే సర్వే సంస్థలు ఇచ్చిన రిపోర్టులో చెరువులు, నీటి పారుదల వసతులు, ఫారెస్ట్ ల్యాండ్ వంటి అంశాలను రెవెన్యూ అధికారులు పరిశీలించి సర్వేసంస్థకు సమాచారం ఇస్తారు.సర్వేలో మార్పులు చేర్పులు సూచిస్తారు. దాని ఆధారంగా అలైన్‌మెంట్ ఫైనల్ చేస్తారు. ఈ అలైన్‌మెంట్‌ను కేంద్రం ఆమోదించాలి. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారని విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేస్తూ కేవలం కొందరికి ప్రయోజనం చేకూర్చేందుకు అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. త్వరలోనే అన్ని విషయాలను బయటపెడతానని కేటీఆర్ చెప్పారు.

## ఫార్మా కంపెనీ కోసం మార్చారనేది స్థానికుల ఆరోపణ?

ఆర్ఆర్ఆర్‌లో అంతర్భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 59.33 కి.మీ. రోడ్డునిర్మిస్తున్నారు. తుర్కపల్లి యాదగిరిగుట్ట,భువనగిరి, వలిగొండ చౌటుప్పల్ మండలాల్లోని 34 గ్రామాల గుండా ఈ రోడ్డు వెళ్తోంది. రాయగిరి, చౌటుప్పల్ వద్ద ఇంటర్ చేంజ్ జంక్షన్లు నిర్మించనున్నారు. దీని కోసం 1927 ఎకరాల భూమి అవసరం. భువనగిరి మండలంలోని రాయగిరి గ్రామానికి చెందిన రైతులు వరంగల్ హైవే విస్తరణలో భూములు కోల్పోయారు.తాజాగా ఆర్ఆర్ఆర్ లో కూడా భూములు కోల్పోవాల్సి వస్తోంది. దీంతో రైతులు భూములు ఇవ్వడానికి ఆసక్తి చూపడం లేదు. చౌటుప్పల్, గట్టుప్పల్, మర్రిగూడ మండలాలకు చెందిన రైతుల సర్వే నంబర్లను అధికారులు ప్రకటించడం తో బాధితులు తాము ఆర్ఆర్ఆర్‌కు భూములు ఇవ్వలేమని ఆందోళన బాట పట్టారు. చౌటుప్పల్ లో ఇంటర్ ఛేంజ్ జంక్షన్ లో మార్పులు చేశారు. దీంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండుగా చీలనుంది. ఓ ఫార్మా కంపెనీ కోసం మార్చారనేది స్థానికులు ఆరోపిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, చౌటుప్పల్ మధ్య 28 కి.మీ. ఉంది. వాస్తవానికి ఔటర్ నుంచి 40 కి.మీ. దూరంలో ఆర్ఆర్ఆర్ ఉండాలి. ఇది మార్చని పక్షంలో ఇప్పటికే ఖరారైన నార్త్ అలైన్‌మెంట్ మార్చాలని రైతుల డిమాండు చేస్తున్నారు.

## ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా!

ఈ నెల 13న చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంవద్ద రైతులు నిర్వహించిన ధర్నాకు మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మునుగోడు అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్ జీ మనోహర్ రెడ్డి తమ మద్దతు పలికారు. ఆర్ఆర్ఆర్‌ను ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కి.మీ. దూరంలో నిర్మించాలని డిమాండ్ చేశారు.

## మార్కెట్ రేటు ప్రకారం పరిహారం : రైతుల అభ్యర్థన

ప్రస్తుత ప్రతిపాదనలోనే అలైన్‌మెంట్ లో నిర్మించాల్సివస్తే తమకుమార్కెట్ రేటు ధర ప్రకారం పరిహారం చెల్లించాలని కోరుతున్నారు ఈ డిమాండ్ తో రైతులు హైదరాబాద్ హెచ్‌ఎండీఏ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.

## ట్రాఫిక్ రద్దీ భారాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో ట్రిపుల్ ఆర్ !

హైదరాబాద్ చుట్టూ ఉన్న జిల్లాలకు కనెక్టివిటీని పెంచడంతో పాటు హైదరాబాద్‌పై ట్రాఫిక్ రద్దీ భారాన్ని తగ్గించడం కోసం ట్రిపుల్ ఆర్‌ను ప్రభుత్వం చేపట్టింది.హైదరాబాద్ తో పాటు జిల్లాల్లో కూడా రియల్ ఎస్టేట్ అభ్భివృద్ధికి ఈ రోడ్డు కీలకంగా మారనుంది. ఢిల్లీ ఎన్‌సీఆర్, బెంగుళూరు శాటిలైట్ టౌన్ షిప్ తరహాలో హైదరాబాద్ రూపురేఖల్ని ఆర్ఆర్ఆర్ మార్చనుంది. ఆర్ఆర్ఆర్ ఉత్తర,దక్షిణ భాగాలుగా ఉంటుంది. ఉత్తర ,దక్షిణ భాగాలు కలిపితే 340 కి.మీ.గా తొలుత ప్రతిపాదించారు. ఉత్తర భాగం 161 కి.మీ. దక్షిణభాగం 182 కి.మీ. భూసేకరణతో కలిపితే ప్రాజెక్టుకు రూ. 21,480 కోట్లు ఖర్చు అవుతోందని అంచనా.

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో భౌగోళికంగా ఇబ్బందులు?

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం కంటే దక్షిణ భాగంలో మార్గం ఎక్కువగా ఉంది. అంతేకాదు భౌగోళికంగా దక్షిణ భాగంలో రోడ్డు నిర్మాణ పనులకు ఇబ్బందులున్నాయి. అంటే కొండలు, గుట్టలతో పాటు చెరువులు, కుంటల వంటివి ఎక్కువగా ఉన్నాయి. ట్రాఫిక్ తక్కువగా ఉండే ఈ మార్గంలోఫోర్ వే అవసరమా అనే చర్చ కూడా అధికారుల్లో వచ్చింది. ఐతే చివరకు కేంద్రం అనుమతిని ఇచ్చింది. అలైన్ మెంట్ కోసం సర్వే చేసే సమయంలో కొండలు, గుట్టలను సర్వేసంస్థలు గుర్తించాయి అయితే ఇలాంటి అడ్డంకులను దాటుకుని దక్షిణ భాగం అలైన్ మెంట్ కు 2025 జూన్ లో తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. దక్షిణ భాగం 201 కి.మీ. ఉంటుంది. ఉత్తర భాగం 161 కి.మీ పరిమితమైంది. భౌగోళికంగా ఇబ్బందులను తప్పించేందుకు మార్పులు చేయడంతో 182 కి.మీ నుంచి 201 కి.మీ. పెరిగినట్టుగా చెబుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేగా దీన్ని డెవలప్ చేస్తారు. యాదాద్రి భువనగిరి, నల్లగొండ , రంగారెడ్డి, మహబూబ్ నగర్, వికారాబాద్,సంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల గుండా ఈ రోడ్డు వెళ్తోంది. జాతీయ రహదారి 65, జాతీయ రహదారి 163, స్టేట్ హైవే19, జాతీయ రహదారి 76ను ఈ రోడ్డు అనుసంధానం చేస్తోంది. ఈ ప్రతిపాదిత మార్గంలో ఎక్కడా కూడా కొండలు, గుట్టలు తవ్వాల్సిన అవసరం లేదు. గంటకు 120 కి.మీ. వేగంతో వాహనాలు ప్రయాణించేలా రోడ్లను నిర్మించనున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ముల్కనూర్ ఎస్సై రాజ్ ఈవో పూర్ణచందర్

**భీమదేరుపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 20)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం రోజున మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ ఎస్సై రాజు ఆదివారం రోజున అమావాస్య సర్వేశం రోజున జరుపుకునేతెలుగింటి ఆడపడుచులు ఎంగిలి పూల బతుకమ్మ పండుగ పోచమ్మ తల్లి దేవాలయం మరియు కొత్త శివాలయం మేజర్ గ్రామపంచాయతీ పరిసరా ప్రాంతాల ఏర్పాట్లుపరిశీలించారు ఎంగిలిపూల బతుకమ్మ జరుపుకొని ఆడపడుచులకు పండుగ పర్వదినం నేపథ్యంలో విద్యుత్ సరపర పరంగా ఎలాంటి అంతరాయం కలగా కుండా ప్రజలకు అందుబాటులో విద్యుత్ అధికారులుఉండాలని ఆదేశించారు



## నేను రాను కొడుకో... సర్కారు దావఖాన కి

- పేద ప్రజలంటే ఎంజీఎం వైద్యులకు ఎందుకు అంత నిర్లక్ష్యం
- నిరుపేద మహిళ ప్రాణం ప్రమాదంలో
వైద్యో నారాయణ హరి అంటే అర్థం ఇదేనా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




ఉత్తర తెలంగాణ ప్రముఖ ప్రధాన వైద్యశాల ఎంజీఎం లో జరుగుతున్న సంఘటనలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. శనివారం ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం బయట పడింది. ఫిమేల్ మెడికల్ వార్డులో చికిత్స పొందుతున్న జ్యోతి అనే రోగికి ఓ పాజిటివ్ రక్తం కు బదులు బి పాజిటివ్ రక్తం ఎక్కించారు. దీంతో ఆ మహిళ రోగి పరిస్థితి ఆందోళనకరంగా విషమంగా మారింది. ఇది గ్రహించిన వైద్యులు గుట్టు చప్పుడు కాకుండా వైద్యం అందిస్తూ వారు చేసిన తప్పును ఒప్పుగా మార్చే ప్రయత్నం చేయడం అందరినీ విస్మయానికి గురిచేసింది. వైద్యుల తీరుపై సదరు మహిళ బంధువులు మండిపడుతున్నారు. వరంగల్ ప్రధాన ఆసుపత్రి అయిన ఎంజీఎంలో వైద్యుల నిర్లక్ష్యం సిబ్బంది నిర్లక్ష్యం పేషంట్లపై వారు ప్రవర్తిస్తున్న తీరు పలు వివాదాలకు దారి తీస్తుంది.ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వం కలగజేసుకొని రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## చింతలపల్లిలో వికలాంగులు వృద్ధులు వితంతువుల నిరసన

- ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలకు నేలవారి జీతాలు వెంటనే నిలిపివేయాలి
- చింతలపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శనగరపు వంశీ మాదిగ

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంతో పాటు దామెర వల్బాపూర్ కోతుల నడుమ గోపాల్పూర్ కేశవాపూర్ తిమ్మాపూర్ బావుపేట తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డురి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆదేశాల మేరకు శనివారం రోజున వికలాంగులు వృద్ధులు వితంతువులు పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ కార్యాలయముల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం గ్రామ కార్యదర్శిలకు వినతిపత్రం సమర్పించారు ప్రజా ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలో పాల్గొన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గ్రామ ఉపాధ్యక్షుడు శనిగరపు వంశీ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రతినెల ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలకు గడియారం మోగినట్లు జీతాలు పడుతున్నా పేదల కష్టాలు మాత్రం పట్టించుకోవడంలేదు అని తీవ్రస్థాయిలో విమర్శించారు

వికలాంగులు వృద్ధులు వితంతువులు తమ ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ హామీలను విశ్వసించి ఓటు వేశారు కానీ ఇప్పటి వరకు ఆశలన్నీ నిరాశలుగానే మారాయి అని పేర్కొన్నారు వెంటనే వికలాంగులకు రూ.6000 వితంతువులు గీతకార్మికులు ఇతర పెన్షన్ దారులకు రూ 4000 పూర్తిగా కండరాల కోల్పోయిన వారికి రూ.15000 పెన్షన్లు అమలు చేయాలి లేనిపక్షంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో వికలాంగులు వృద్ధులు వితంతువులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారు అని హెచ్చరించారు

నిరసనలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ రోజువారీ జీవనానికి పెన్షన్ చాలా అవసరం అని కూరగాయలు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో మాకు హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేయకపోవడం మాకు బతుకుదెరువు లేకుండా చేస్తుందని పెన్షన్ కోసం ఎదురుచూస్తూ రోజులు గడుపుతున్నాం అని వేదన వ్యక్తం చేశారు గ్రామంలలో వృద్ధులు వికలాంగులు వితంతువులు పాల్గొన్న ఈ నిరసనలో పంచాయితీ కార్యాలయం వినతిపత్రం అందుకున్న గ్రామ కార్యదర్శి దీనిని పైస్థాయి అధికారులకు చేరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతులు వికలాంగులు తదితర పింఛన్దారులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ

- దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక టెక్నాలజీ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం
- ఫ్యాక్టరీ లో ట్రయల్ రన్ విజయవంతం
- సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్ తో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ
- ఆయిల్ ఫామ్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుంది....
- త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం..మంత్రి తుమ్మల



**నీలగిరి వార్త హైద్రాబాద్**

..... నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ తో ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.శనివారం నాడు అధికారులతో కలసి సిద్దిపేట జిల్లా నర్మేట్ట లో ఆయిల్ ఫెడ్ 300 కోట్లతో నిర్మాణం చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామని, దేశంలోనే తొలి సారిగా అత్యాధునిక టెక్నాలజీ తో ఫ్యాక్టరీ నిర్మాణం చేసినట్లు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు తో దీర్ఘకాలిక లాభాలు ఉంటాయని,అంతర పంటల సాగుతో అదనపు లాభాలు రైతులకు లభిస్తాయని తెలిపారు.దేశంలోనే ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుందనీ మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రం ఆర్థిక భారం పడిన సరే రైతులకు లాభం జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష కి అనుగుణంగా నిర్మాణం పూరయ్యిందన్నారు.ఇక్కడ కాయ నుంచే కాకుండా, విత్తనాల నుంచి కూడా ఆయిల్ తీసే విధానం కూడా ఉందన్నారు.ఫ్యాక్టరీ కి కావలసిన విద్యుత్తుని, ఆయిల్ ఉత్పత్తిలో వెలువడే వ్యర్థాలతో ఇక్కడే తయారు చేయడం జరుగుతుందనీ తెలిపారు.స్థానిక రైతులతో మాట్లాడిన మంత్రి వారి సమస్యలు, సాగు చేసే విధానం అడిగి తెలుసుకున్నారు.రైతులకు ట్రాన్స్ పోర్టు చార్జీలు చెల్లింపు లో జాప్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా స్పందించిన మంత్రి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ పంట సాగు ఇంకా ఎక్కువ పెరిగేలా శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.రైతులు సరైన సమయంలో సరైన ఎరువులు వాడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.పంట దిగుబడికి వచ్చేలోపు అంతర పంటగా కోకో,జాజి,మెకడామియం, మునగ లాంటి పంటలు వేసుకోవడం వల్ల రైతులకు అదనంగా లాభం చేకూరుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. పాత రకం పంటలైన వరి, మొక్కజొన్న,



ప్రత్తి , మిరప లాంటి పంటలకి ప్రకృతి విపత్తులు వల్ల పంట నష్టం,మరియు పంటని అమ్ముకోవడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఆయిల్ ఫామ్ పంట రైతు ఇంటి వద్ద నుంచే నిర్ణిత ధరతో నేరుగా అమ్ముకోవచ్చని, దానికి సంబంధించిన డబ్బులు కూడా 3 రోజుల్లోనే రైతు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. ప్రస్తుతం 19107 రూపాయలు ఉన్న ఉన్న ధర, త్వరలో 20000 గా అవ్వాలని, రైతులు అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు గెల సైజు పెద్దగా, ఆకు సైజు చిన్నగా ఉండేలా మేలురకం మొక్కలని ఎంత ఖర్చు అయిన రైతులకి అందించి పంట సాగు,మరియు దిగుబడి పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ఫ్యాక్టరీలో మిగిలి ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

## భీమదేవరపల్లి లోని అన్ని గ్రామ పంచాయతీల ముందు వికలాంగులు మరియు చేయూత పింఛన్దారుల ధర్నా కార్యక్రమం

అనంతరం ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈరోజు వికలాంగుల పింఛన్ 6000 పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత కార్మికులతో పాటు ఇతర పింఛన్దారులకు 4000 పింఛన్ పెంచాలని ఇప్పటికి నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు తక్షణమే మంజూరు చేయాలి

**భీమదేరుపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 20)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శనివారం రోజున పలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ గారి ఆధ్వర్యంలో ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ కి పెన్షన్ దారుల కోసం పింఛన్లు పెంచాలని వినతి పత్రం అందజేశారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విహెచ్పిఎస్ సీనియర్ నాయకులు కోంద్ర సత్యం మరియు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000 ఎంచుతామని అలాగే వృద్ధుల వితంతుల పాటు ఇతర పెన్షన్ దారులకు పెన్షన్ 2000 నుండి 4000 పిలుస్తామని హామీ ఇచ్చారు ఎన్నికల మేనిఫెస్టో కూడా వాగ్దానం చేశారు కానీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వడం లేదు ఘోరమైన మోసం ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న పెన్షన్ వికలాంగుల వృద్ధులకు వితంతులతో పాటు ఇతర పింఛన్దారులకు ఏమాత్రం సరిపోవడం లేదని దీన్ని వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ప్రస్తుతం పెన్షన్ వల్ల నెల రోజులపాటు సృష్టికారమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు అంగవైకల్యం ఉన్న సహాయ స్థితి నివారణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు అవహేళలు ఎదుర్కొంటున్న వికలాంగులు వృద్ధులు విద్యార్థులతో పాటు ఇతర పెన్షన్ దార్ల యొక్క దీని పరిస్థితి ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుచున్నాము కనీసం సరి అయిన తిండి తినడానికి కూడా సరిపోని పరిస్థితి నెల కుందనిప్రభుత్వానికి కనీసం మానవత్వం లేకుండా పెన్షన్ దారులను గుర్తించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం చేయూత




పింఛన్లు పెంచాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృతంలో ఇతర పెన్షన్ దారిలో బృద్దం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ వద్నూరి లక్ష్మణ్ కుమార్ గారికి కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి పెన్షన్ పెంచేలా బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వం నుండి ఇప్పటికి ప్రభుత్వం స్పందించి పక్కా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం వికాలాంగులు కార్వేలు వృద్దులకు వితంతులతో పాటు ఇతర పెన్షన్ దారులకు నాలుగేళ్లు పూర్తిస్థాయి వైఖల్యం కలిగిన వారికి 15 వేల పెన్షన్ ఇస్తున్నారు తెలంగాణ పెన్షన్ పెరుగకపోవడం వల్ల పెన్షన్ దారులు అన్యాయానికి గురవుతున్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించి వికలాంగులకు పింఛన్ 6000 అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు 4000 పెంచాలని మరియు నూతన పెన్షన్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి పెన్షన్ సౌకర్యాన్ని కార్యదర్శుల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు

ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా నాయకులు కొంద్ర సత్యం పెండ్యాల కుమారస్వామి విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు రంగు సంపత్ విహెచ్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మండల నాయకులు దాసరి రాజు విహెచ్పిఎస్ మండల నాయకులు కూన కుమారస్వామి కాసవేన కుమారస్వామి గిరవైన వెంకటరాజ్యం సదానందం పిసరకనకయ్య పిల్లాల సారయ్య మూటిక వెంకన్న కూన ముండయ్య ఓదేలు గొల్లిన రాజయ్య విహెచ్పిఎస్ మండల నాయకులు బైరి కుమారస్వామి జే రాజు గంగారపు కవిత బండారి రాజు మొలుగూరి ఓదెలు కొత్తపల్లి శ్రీనివాస్ దానం రఘురాం సంఘ వెంకటయ్య సిరికొండ వెంకటయ్య పెద్ది బిక్షపతి ఎమ్మార్పీఎస్ నాయకులు మాడుగుల ప్రభుదాస్ దళిత బహుజన నాయకులు కండె చక్రపాణి తదితరులు పాల్గొన్నారు

## మధుయాష్కిగౌడ్ ని పరామర్శించిన ఉప్పల

**ఎల్బీనగర్ నీలగిరి వార్త( సెప్టెంబర్ 20):**

స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త శనివారం బంజారా హిల్స్ లోని వారి నివాసానికి వచ్చి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టె÷– కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు– 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు– అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు–బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు– ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు– ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు– మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008–09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి–మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్–జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగు తున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు మున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుంది. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను అక్కడి చట్టాలు అడ్డుకుంటాయా లేదా అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

## నూలు సత్రంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

స్థానిక కళ్యాణమండపం ప్రాంగణం లో శనివారం నూలు ట్రస్ట్ సభ్యులు స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు అనంతరం నూలు సత్రం చైర్మన్ నాళం వీర వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రంతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ సుబ్బారావు ఈవో బాలకృష్ణ సిహెచ్ వి లక్ష్మి ట్రస్ట్ సభ్యులు అంజి బాబు విజయ భాస్కర్ కె నవ్య పాల్గొన్నారు.



## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కొవ్వూరు డిపో మేనేజర్ ఎస్ ఏ నాయక్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ముందుగా ఆర్టీసీ అధికారులు సిబ్బంది కలిసి బస్టాండ్ ప్రాంగణ పరిసరాలను పరిశుభ్రం చేశారు అనంతరం మొక్కలు నాటారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎస్ ఏ నాయక్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని వ్యవస్థ కూడా బాగుంటుందని మన చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు డిపో ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ-పాస్ యంత్రాలు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కోవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో డీలర్లకు కొత్తగా 382 ఈ–పాస్ యంత్రాలను ఆర్డీవో కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత , తహసీల్దార్ కోవ్వూరు, సి.ఎస్.డి.టి.పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డిఓ రాణి సుస్మిత మాట్లాడుతూ,65 ఏళ్లకు పైబడిన లబ్ధిదారులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని డీలర్లకు ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా సాగే విధంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరిస్తోందని పేర్కొన్నారు. ఇంకా పంపిణీ చేయని డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## స్వచ్ఛాంధ్రప్రదేశ్ వైపు పయనిద్దాం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నివారించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించాలన్నారు. శనివారం ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛాంధ్ర –స్వర్ణాంధ్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, స్థానికులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలను నాటారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రం చేశారు ఈ సందర్భంగా ఆర్డిఓ రాణి సుష్మిత మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంక్షేమ శాఖ వసతి గృహాల ఆవరణల్లో మొక్కలు నాటాలని సూచించారు. చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణకు చాలా అవసరమని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కావున నాటే ప్రతి మొక్క బ్రతికేలా చూసుకోవాలని సూచించారు. అలాగే స్వచ్ఛాంధ్ర నిర్మాణ క్రమంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రంతో పాటు పరిసరాల ను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వి ఆర్ ఏ లను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

విఆర్ఏలకు కనీస వేతనం రూ 26, వేలు ఇవ్వాలని విఆర్ఏ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని విఆర్ఏల సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మల్లి మొగ్గ వెంకటరమణ డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొవ్వూరు డివిజన్ పరిధిలో విఆర్ఏలు శనివారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ముందు నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు అనంతరం కె.ఆర్.సి సి తాసిల్దార్ అచ్యుత కుమారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వి ఆర్ఏలు అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఏల సంఘ నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా తమ సమస్యలు పట్టించుకోవడంలేదని గత 30 సంవత్సరాలుగా విఆర్ఏలుగా పనిచేస్తున్నామని పై స్కేలు అమలు చేయాలని కనీస వేతనం 26, వేలు ఇవ్వాలని నామినీలను విఆర్ఏలుగా నియమించాలని అర్హులకు ప్రమోషన్ కారణ్య నియమాలు వంటి సమస్యలు పరిష్కరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి డివిజన్ వీఆర్ఏల సంఘం అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్ సెక్రటరీ టి సతీష్ కుమార్ కోశాధికారి కె సూర్యచంద్రరావు కొవ్వూరు డివిజన్ పరిధిలో విఆర్ఏలు పాల్గొన్నారు.



## భారీతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

**హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు**

**ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు**

**వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే**

**నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు**

**ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్**

**వాషింగ్టన్,సెప్టెంబర్20నీలగిరి వార్త ప్రతినిధి**

అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు–, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్–1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు– యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు– తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్–1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్–1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు.

## ట్రంప్ వీసా పిడుగులతో టెక్ కంపెనీలు అప్రమత్తం

**విదేశాల్లో ఉంటు వెంటనే అమెరికా చేరుకోవాలని ఆదేశం**

**మెక్రోసాఫ్ట్, మెటా, జెపి మోర్గాన్ వంటి సంస్థల హెచ్చరిక**

**వాషింగ్టన్,సెప్టెంబర్20నీలగిరి వార్త ప్రతినిధి**

హెచ్–1బీ వీసాదారుల వార్షిక రుసుము లక్ష డాలర్లు విధిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన నేపథ్యంలో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. నూతన నిబంధనల నేపథ్యంలో అమెరికా వెలుపల ఉన్న హెచ్–1బీ, హెచ్–4 వీసాదారులు సెప్టెంబరు 21లోపు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్గత ఈమెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం కొంతకాలం పాటు– అక్కడే పనిని కొనసాగించాలని సంస్థ సూచించినట్లు సమాచారం. హెచ్–1బీ వీసాపై ట్రంప్ ప్రకటన నేపథ్యంలో జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా సైతం తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పూర్తి స్పష్టత వచ్చేవరకు కనీసం రెండు వారాల పాటు అమెరికాలోని ఉద్యోగులు ఎక్కడికీ వెళ్లొద్దని సూచించింది. ఇతర దేశాల్లో ఉన్న హెచ్–1బీ, హెచ్–4 వీసాదారులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు వచ్చేలా ఏర్పాట్లు– చేసుకోవాలని కోరింది. అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ట్రంప్ తీసుకొచ్చిన ఈ నూతన నిబంధన సెప్టెంబరు 21 నుంచి వర్తించనుంది. ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి హెచ్–1బీ వీసాదారులు ఎవరైనా అమెరికాలోకి ప్రవేశించాలన్నా.. లేదా ప్రవేశించే ప్రయత్నాల్లో భాగంగా ఈ వీసాకు దరఖాస్తు చేసుకున్నా లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి.

ప్రఖ్యాత టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలాకాలంగా హెచ్–1బీ వీసాలను వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం హెచ్–1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం కంపెనీలకు పెను భారంగా మారనుంది. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది.

# అనాధలకు,రోగులకు, ప్రతిశనివారం అన్నదానంచేస్తున్న దంపతులు

## మానవసేవే మాధవ సేవ అని అక్షరాల నిరూపిస్తున్న దాతృత్వం

## గురుస్వామి మాజీ ఎంపీపీ కొత్త కాపు రమా సంజీవరెడ్డి దంపతులు.

(నీలగిరివార్త ప్రతినిధి రంగారెడ్డి)

మనిషి జీవితమంటే పుట్టుక, గిట్టుక కాదని ఉన్న దానిలో అనార్తులకు సేవ చేయడమే మానవసేవే మాధవ సేవ అని అక్షరాల నిరూపిస్తున్న గురుస్వామి మాజీ ఎంపీపీ కొత్త కాపు రమాసంజీవరెడ్డి దంపతులు.

పటాన్ చెరువు మండలం పాటి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ అయ్యప్ప స్వాముల ఆరాధ్యుడు గురుస్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి.ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని ఈరోజు పదిమందికి సహాయం చేసే స్థాయికి ఎదగడం హర్షించదగ్గ విషయమని స్థానికులు అభినందిస్తున్న నేపథ్యం తాముచేస్తున్న వ్యాపారంలో వస్తున్న లాభాలను కొంత నిరాశ్రయులైన వృద్ధుల ఆశ్రమంలో ఉంటున్న నిరాశ్రయ వృద్ధులకు, అలాగే ప్రభుత్వ దవాఖానాలలో చికిత్సలు పొందుతున్న రోగులకు అన్నదానం ప్రతి శనివారం చేస్తుండటం రమా సంజీవరెడ్డి మిత్రబృందంతో కలిసి వృద్ధుల ఆశ్రమాలకు వెళ్లి, అల్పాహారముతోపాటు భోజనాలను ఆయా ఆశ్రమాలలో, దవాఖానాలలో ఆనవాయితీగా అందిస్తుండడంతో పఠాన్ చెరువు ప్రాంతంలో రమా సంజీవరెడ్డిదంపతులకు ప్రత్యేకమైన గుర్తింపు రావడం హర్షించదగ్గ పరిణామమని స్థానికులు అభినందించారు.వయసు మీద పడ్డ వృద్ధుల యొక్క ఆశీస్సులుకూడా రమాసంజీవరెడ్డి దంపతులకు దక్కుతుండడంతో ఈ ప్రాంతంలో ఆదర్శ కుటుంబంగా పేరు తెచ్చుకున్నారు శనివారం వచ్చిందంటే ఆయా ఆశ్రమాల వృద్ధులు, దవాఖానాలలోని రోగులు ఆదర్శదంపతులుగాపిల్వబడుతున్న రమాసంజీవరెడ్డి దంపతులు ఆహార పొట్లాలుపంచారని ఇటీవల పటాన్ చెరువు ప్రభుత్వ దవాఖానాలో వీల్ చైర్స్, స్ట్రెచర్స్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని దవాఖాన ఇన్చార్జి డాక్టర్ ప్రవీణ చెప్పడంతోనే వెంటనే వీల్ చైర్స్, స్ట్రెచర్స్ ను అందజేసి ప్రభుత్వ డాక్టర్ల మన్నలను పొందారు ఇదే విషయమై రమాసంజీవరెడ్డితో మాట్లాడగా ఒకప్పుడు వ్యాపారంలో జరిగిన ఒడుదుడుకులు, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న వ్యక్తినని, అంచలంచెలుగా కష్టపడి గ్రామ ఎంపీటీసీగా సేవలు చేశానని, వెంటనే పటాన్ చెరువు ఎంపీపీ పదవి కలిసి రావడంతో మండలంలో ఎంపీపీ గా సేవలందించానని పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతం లో గుర్తింపు ఉన్న కుటుంబం గా ప్రజలు మా దంపతులను ఆదరిస్తుండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అంతేకాకుండా పటాన్ చెరువు శాంతినగర్, శ్రీనగర్ జంటకాలనీల్లో అన్ని సౌకర్యాలతో కూడిన అత్యాధునిక అయ్యప్ప స్వామి దేవాలయాన్ని స్థానిక ట్రేడ్ యూనియన్ నాయకుడు పటేల్ డాక్టర్ నర్ర బిక్షపతి గురుస్వామితో కల్సి



పట్టణప్రజలందరికీఅందుబాటు లో ఉండే విధంగా దేవాలయ నిర్మాణం చేశామని అన్నారు. నిత్యం అయ్యప్ప స్వామి దేవాలయంలో ధూప దీప, నైవేద్యాలతో కాలనీలలో అయ్యప్ప నామస్మరణం జరుగుతుండడంతో కాలనీలలో భక్తి భావం సంతరించుకుంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్పల పవిత్ర 40 రోజుల దీక్షలు మేము ఏర్పాటు చేసిన దేవాలయంలో భక్తి శ్రద్ధలతో, అయ్యప్ప స్వామి నామస్మరణ చేయడం తమ అయ్యప్పస్వామి మిత్ర బృందానికి ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. కాలనీలవాసుల భక్తులు సైతం 40 రోజుల దీక్ష సమయంలో కాలనీలవాసులు పాల్గొంటుండడం స్వామియేశరణం అయ్యప్ప అంటూ భక్తులు పరవశించి పోవడం తమకు చాలా ఆనందాన్నిస్తుందని అన్నారు. ఇలాగే భగవంతుడు కరుణిస్తే ఇంకా ఇటువంటి సామాజిక సేవలు చెయ్యాలనే కుతూహలంతో ఉన్నానని అన్నారు. ప్రతి శనివారం మేము చేసే సేవా కార్యక్రమంలో తమ మిత్రబృందం ట్రేడ్ యూనియన్ నాయకుడు డాక్టర్ నర్రా బిక్షపతి పటేల్, పట్లోళ్ల వినోద్ రెడ్డి, బ్యాటరీ శంకర్,పాటి శ్రీనివాస్ గౌడ్,సురేందర్ గౌడ్, కొండకల్ సంజీవరెడ్డి, కమ్మరి చంద్రశేఖరచారి తదితర మిత్రుల సహాయ సహకారాలతో ఈ బృహత్తర కార్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని మాజీ ఎంపీపీ గురు స్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి దంపతులు తెలిపారు.

# ఎర్ర రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం పదివేల రూపాయల నగదు క్వింటాలు బియ్యం అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన మాస్టర్ ఎర్ర పెద్దిరాజు ఇటీవల అకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల హెూటల్స్ అసోసియేషన్ దేవరకొండ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ?10,000 నగదు ఒక క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా హెూటల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రరాజు ,దేవరకొండ అధ్యక్షులు దుర్గేష్ ,దేవరకొండ కార్యదర్శి నరేష్ ,సంతోష్ ,లో ఆర్థిక సహాయం చేయగా నరసింహులు లక్ష్మణ్, రామకృష్ణ ,నరేందర్ ,అనిల్, రాము, పాల్గొన్నారు.



# మైనార్టీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## మునగాల మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ పాషా

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 20



మునగాల:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మునగాల మండల మైనార్టీ నాయకులు షేక్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన వితంతువులు, ఒంటరిమహిళలు, అనాధలు,అవివాహికలకు ఆర్థికంగా చేయూతనిచ్చే ఉద్దేశంతో వారికి ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, పథకం ద్వారా 50 వేల రూపాయలు స్వయం ఉపాధి చిరు వ్యాపారాలు ప్రారంభించడానికి అదేవిధంగా ఫకీరు దూదేకుల వర్గాలకు చెందిన వారి కొరకు రేవంతన్న కా సహార అనే ప్రారంభించి స్వయం ఉపాధి కల్పించుకునేందుకు ఒక లక్ష రూపాయలు అర్హులైన వారికి ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈపథకానికి అర్హులైన వారు అక్టోబరు ఆరవ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని అన్నారు.

ఈసందర్భంగా తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, మైనార్టీ సంక్షేమశాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్, స్థానిక నీటిపారుదలశాఖ,పౌరసరఫరాల శాఖమంత్రివర్యులు నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ శాసన సభ్యురాలు శ్రీ నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# గాంధీజీ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 20:





ముందస్తు బతుకమ్మ సంబరాలను మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల్లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గౌరీదేవికి పూలమాలలు వేసి, పూజలు చేసి బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింటిలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ... బంధాలు మరియు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ.... ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశం చక్కగా వివరించారు. గౌరీ మాత వేషధారణలో ఉన్న చిన్నారులు ఆకర్షించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# ఎస్ పి ఆర్ సెమి రెసిడెన్షియల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పువ్వుల పండగ బతకమ్మ అని ఎస్ పి ఆర్ సెమీ రెసిడెన్షియల్ స్కూల్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ పొట్టుముత్తు మహేశ్వర్ అన్నారు . బతుకమ్మ ముందస్తు పురస్కరించుకొని శనివారం దేవరకొండ పట్టణంలోని ఎస్.పి.ఆర్ సెమీ రెసిడెన్షియల్ హైస్కూల్లో విద్యార్థినీలు రంగురంగుల పువ్వులను పేర్చి లయబద్ధంగా అడుగులు వేస్తూ బతకమ్మ పాటలతో బతుకమ్మను కొలిచి ఆడారు .ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయినీలు సైతం చిన్నారులతో బతుకమ్మలు ఆడి సరదాగా గడిపారు .వాటి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించి పండగ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి నుంచి వచ్చేటువంటి పువ్వులను పూజిస్తూ ఆడే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ పొట్టుముత్తు మహేశ్వర్ , వైస్ ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయ బృందం చంద్రయ్య, శ్రీను ,పాపయ్య, ఏడుకొండలు, వెంకటయ్య, జోసెఫ్ ,నాగరాజు, కనీజ్ ఫాతిమా , కవిత, అయేషా ఫాతిమా, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో ఇక్బాల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

'స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా యాకుబ్ పుర లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో ఫోర్ట్ వరంగల్ ఎంఆర్ఓ మహమ్మద్ ఇక్బాల్ ముచ్చటించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.



# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 20):

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్ల సుదీర్ రెడ్డి అన్నారు.గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ కు చెందిన శ్రీధర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అతని ఆపరేషన్ కు కావలసిన రూ 2 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సీ.చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భారస నాయకులు యాద శంకర్ పాల్గొన్నారు.



# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పువ్వుల పండగ బతకమ్మ అని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరుపెల్లి రాజేష్ అన్నారు . బతుకమ్మ ముందస్తు పురస్కరించుకొని శనివారం దేవరకొండ లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థినీలు రంగురంగుల పువ్వులను పేర్చి లయబద్ధంగా అడుగులు వేస్తూ బతకమ్మ పాటలతో బతుకమ్మను కొలిచి ఆడారు .ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయినీలు సైతం చిన్నారులతో బతుకమ్మలు ఆడి సరదాగా గడిపారు .వాటి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి నుంచి వచ్చేటువంటి పువ్వులను పూజిస్తూ ఆడే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు ప్రిన్సిపాల్ జి. మోహన్ రావు నాంపల్లి

నీలగిరి వార్త సెప్టెంబర్ 20:

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్ కౌన్సిలింగ్ గదిని రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువు, పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడికి గురి కావద్దని... ప్రశాంత వాతావరణంలో చదువులు కొనసాగించాలని ఆయన సూచించారు... విద్యార్థులు తమకు ఏమైనా సమస్యలు ఉత్పన్నం అయితే స్టూడెంట్ కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని, లేదా విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెలీమానస్ 14416 ను సంప్రదించవచ్చన్నారు. చదువు పట్ల భయాందోళనకు గురయ్యే విద్యార్థులు కౌన్సిలర్లను సంప్రదించాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు హాజరై తమ భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు... ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్లు రజనీకాంత్, సృజన్ కుమార్, అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, ముత్యాలు, శిరీష, సైదయ్య, బ్రహ్మాచారి , మహేశ్వర్ రెడ్డి , లోకేష్, మధుసూదన్, రజియా బేగం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మీల్స్ ఆన్ వీల్స్

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో మిత్ర క్లబ్ దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు యాదమ్మల కుమార్తె దేవులపల్లి చంద్రజ్యోతి రామకృష్ణ కుమార్తె మృదుల 14 పుట్టినరోజు సందర్భంగా శనివారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మీల్స్ ఆన్ వీల్స్ భాగంగా 250 మందికి కిచిడిని అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే అనేకమంది అటెండర్స్ కు ఇన్ పేషెంట్లకు మా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ కుటుంబ సభ్యుల జన్మదిన పురస్కరించుకొని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇడం రాములు యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, కోశాధికారి చిలుకూరు వెంకటేశ్వర్లు, జెడ్ సి వనం శ్రీనివాసులు, డిసి గాజుల రాజేష్, డాక్టర్ పి జె శ్యామ్ సన్ ,చిలుకూరు కాశీనాథ్,పులిజాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి లో బతుకమ్మ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మోడల్ బతుకమ్మ సంబరాలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలు పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో కోలాట అడుగులు వేస్తూ బతకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సంస్కృతి ప్రతిబింబమే కాక మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేక అని గౌరమ్మను పూజించడం ఎంతో సేయస్కరమని విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



# సాయిగాయత్రి విద్యాలయలో ముందస్తుగా ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ ఉత్సవాలు

**విద్యార్థులకువిద్యతోపాటు పండుగ సాంప్రదాయాలను, నేర్పించాలి**

**పాఠశాల చైర్మన్ %ఊ% ప్రిన్సిపల్ అర్వపల్లి ఉషారాణి శంకర్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 20**



మునగాల:దసరాఉత్సవాల సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని సాయిగాయత్రి విద్యాలయ లో ,బతుకమ్మ లను తయారుచేసివాటిని పాఠశాల ఆవరణలో ప్రారంభించారు, ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తోచిన విధంగా పూలను తీసుకొచ్చి బతుకమ్మలనుపేర్చి వాటిని అందంగా అలంకరించి బతుకమ్మ ఆడారు వారితో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం,కూడా ఈకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు, ఈకార్యక్రమాన్ని ప్రిన్సిపల్ అరవపల్లి శంకర్,మరియు పాఠశాల చైర్మన్ ఉషారాణి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు,పాఠశాలఉపాధ్యాయ బృందం,కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వారు కూడా విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు, ఈకార్యక్రమంలో పాఠశాల ఏ.వో ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు గోపాలరావు, అంజయ్య, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, సునీత, నాగమణి, ప్రసన్న, వాణి,ఉమా, యమునా, రజిత, చైతన్య, రాజేశ్వరి, అరుంధతి, పావని, కృష్ణవేణి, లక్ష్మి, మరియు విద్యార్థిని విద్యార్థులుపాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపాములమాంటిసోరి ప్రైమ్ స్కూల్లో ఘనంగాబతుకమ్మ సంబరాలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 20**



మునగాల:మండలపరిధిలోని ఆకుపాముల గ్రామంలో మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ ఆకారాలలో పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలను ప్రదర్శించారు. ఈనృత్యాలు సూపర్లను ఆకర్షితులను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడా నైపుణ్యానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దూరం చేస్తాయి అన్న ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ డి జి స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**హాజరైన జోనల్ ఇన్చార్జి స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ**

**నీలగిరి వార్త / మిర్యాలగూడ/ సెప్టెంబర్ 20**

తెలంగాణ సంస్కృత వారసత్వానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను మిర్యాలగూడ లోనే ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ చిహ్నామైన బతుకమ్మ పండుగ విశిష్ట వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ, ఉపాధ్యాయ బృందం, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వారి ఆటపాటలతో అలరించారు.



# దేవరకొండ మున్సిపాలిటీలో స్వచ్ఛతా హి సేవ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా శనివారం జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ స్కూల్ లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ స్వచ్ఛత కాంపిటీషన్లో ప్రైజెస్ డిస్ట్రిబ్యూషన్ చేయించి గ్రౌండ్ మొత్తం క్లీనింగ్ చేయించి ప్లాస్టిక్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి ఇంటి వ్యర్థాలను తడి, పొడి మరియు ప్రమాదకరమైన వర్గాలుగా విభజించడం యొక్క ప్రాముఖ్యత గురించి స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేబక, స్కూల్ పిఈ టి విజయ, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్స్ సక్రు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు ఆఫీసర్స్, విద్యార్థినిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# విజయరాఘవపురం గ్రామచేయూత పెన్షన్ దారుల సంఘంఆధ్వర్యంలో గ్రామ పంచాయతీకార్యాలయం ముట్టడి

**పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి కి అందజేసిన చేయూత పెన్షన్ దారుల సంఘంనాయకులు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 20**

మునగాల:మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం,విజయరాఘవపురం గ్రామంలో చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ ముఖ్యఅతిథిగావిచ్చేసి మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వంఎన్నికలహామీలలో భాగంగా వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ నుండి 6000 రూపాయలు ఇస్తామని ఇతర చేయూత పింఛన్ దారులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం దారుణమని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్లు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం కి చేయూత పెన్షన్ దారుల ఆగ్రహం ఏందో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ప్రభుత్వానికి రుచిచూయించడం చేయూత పెన్షన్ దారులు వెనుకాడబోరని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి , కి పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడంజరిగింది.

ఈకార్యక్రమంలో వికలాంగుల విభాగం నుండి ఆరే మట్టారావు, రేపల్లె ఉషన్, కత్తి వెంకటరమణ, చేయూత పెన్షన్ దారుల విభాగం నుండి పస్తం వెంకటమ్మ, సోమపంగు వెంకటనరసయ్య, చెవుల అబ్రహం,చెవుల పద్మ, భోగెమ్మ,కోటయ్య,లక్ష్మమ్మ, బక్కయ్య,తదితరులు పాల్గొన్నారు.



# న్యూప్రజ్ఞపాఠశాలనందు ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు**

**పాఠశాల కరస్పాండెంట్ కాంచని కృష్ణమూర్తి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 20**

మునగాల:తెలంగాణసాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతూ, ప్రకృతిని పువ్వులను దేవతలుగా కొలిసి ఆడి పాడి పూజించే బతుకమ్మ పండుగ ఉత్సవాల సాంప్రదాయాన్ని పాఠశాల విద్యార్థులకు తెలియజేయడంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక న్యూ ప్రజ్ఞ పాఠశాల నందు, ముందస్తు బతుకమ్మ సంబరాలు వేడుకలను పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో తయారై రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణంలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మల చుట్టూ చప్పట్లు నృత్యాలతో ఆడిపాడుతూ, కోలాటపు ఆటపాటల మధ్య ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ కాంచని కృష్ణమూర్తి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ ఉత్సవాల విశిష్టతను మన భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసం తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి వేడుకలను, పాఠశాలలో నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు మన పూర్వీకుల కట్టుబాట్లు పండగలు వాటి విశిష్టతను మన భవిష్యత్ తరాలైన మన పిల్లలకు విద్యార్థులకు తెలియజేయడంతోపాటు, ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు విద్యార్థుల అందరి మధ్య స్నేహపూర్వక ఐక్యత భక్తి భావం విరజిల్లుతుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# చేయూత పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడి

**పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి కి అందజేసిన చేయూత పెన్షన్ దారులసంఘంనాయకులు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 20**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఆదేశానుసారం కలకోవ గ్రామంలో చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేయడంజరిగింది. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ. ముఖ్యఅతిథిగావిచ్చేసి మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వంఎన్నికలహామీలలో భాగంగా వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ నుండి 6000 రూపాయలు ఇస్తామని ఇతర చేయూత పింఛన్ దారులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం దారుణమని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్లు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం కి చేయూత పెన్షన్ దారుల ఆగ్రహం ఏందో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, నాయకత్వంలో ప్రభుత్వానికి రుచిచూయించడం చేయూత పెన్షన్ దారులు వెనుకాడబోరని ప్రభుత్వాన్ని ఎద్దేవాచేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు,కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడంజరిగింది.

ఈకార్యక్రమంలో చేయూత పెన్షన్ దారుల సంఘంనాయకులు ఉప్పరి పిచ్చయ్య,పాతకోట్ల సందీప్, కుంబజడ వీరబాయి, బెల్లంకొండ భద్రమ్మ, గద్దల మంగమ్మ, మునగలేటి వెంకటయ్య, చిర్రా వెంకటయ్య,పాతకోట్ల గోపయ్య, రఘునాథం, పాతకోట్ల గురవయ్య, కొంపెల్లి ఎంకమ్మ,కుంభజడ కవలమ్మ, మునగలేటి సీతమ్మ, కందుకూరి నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర బీపీ షుగర్ వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో చందంపేట మండలంలోని ముర్పునంతల గ్రామంలో లోకసాని మన్మధ దామోదర్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీలో నిర్వహించడంతోపాటు షుగర్ బిపి పరీక్షలను సైతం ఉచితంగా చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 100 మందికి గాను పరీక్షలు నిర్వహించి పదిమందికి శాస్త్ర చికిత్స చేయడానికి గుర్తించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలతో ఎవరూ బాధపడకూడదని లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ నల్లమాత నారాయణరెడ్డి , సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీనివాసులు, ఆప్తమాలిస్టు హరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# సిట్టింగ్ లు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సి ఐ కి ఫిర్యాదు

**నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు**

**అంగన్వాడి కోడిగుడ్లు పర్మిట్ రూంలో ప్రత్యక్షం అవడం దారుణం**

**వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయం**

**గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం సామాన్యుడి నడ్డి విరుస్తున్న బెల్ట్ షాపులు**

**తక్షణమే లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి**

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్**

**హుజురాబాద్ నీలగిరి వార్త**



హుజురాబాద్ మండలం వ్యాప్తంగా వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా బెల్టు షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ లిక్కర్ మాఫియా బరితెగించింది అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే అక్రమ సిట్టింగ్ లపై మరియు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ లోని మద్యం షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులను విచ్చలవిడిగా తమ కనుసైగలలో నడిపిస్తూ ఒక ప్రత్యేకమైన స్టిక్కర్ వేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని అదేవిధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా పర్మిట్ రూములలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేని కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల పర్మిట్ రూములలో అంగన్వాడి గుడ్లు విక్రయించడం విస్మయానికి గురిచేసిందని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని 24 గంటలు గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించడం వల్ల యువత మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తక్షణమే లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు ఇట్టి విషయమై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తానని తప్పకుండా సదరు సిట్టింగ్ బెల్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ విషయమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

హుజూర్ నగర్ పట్టణంలోస్వయం వ్యక్త శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరపబడుచున్నవి ఈ సందర్భంగా ఆదివారం అమ్మవారిని హరిద్రా కనకదుర్గ దేవిగా అలంకరిస్తారు సాయంకాలం అమ్మవారికి అమ్మవారికి శాస్త్ర నామార్చన ధూప దీప నైవేద్యం మహా మంత్రపుష్పనీరాజనం సమర్పించిన పిదప ఆంజనేయ ఉపాసకులు ఆంజనేయ ఉపవాసకులు ప్రవచనకర్త ప్రవచనకర్త బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి గారిచే ఆధ్యాత్మిక ప్రసంగం పాలకమండలి ఏర్పాటు చేసింది కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరినారు 22 సోమవారం నుండి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు గణపతి పూజ పుణ్యాహవాచనము రక్షాబంధన రక్షాబంధన కార్యక్రమాలు కార్యక్రమాలు వేదమూర్తులచే ఉదయం 9 గంటల నుండి అనంతరం మధ్యాహ్నం మధ్యాహ్నం నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం జరుగును సాయంకాలం అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి అలంకరించి సహస్రనామార్చనతో కుంకుమార్చన జరుగును శ్రీ అన్నమయ్య భజన మండలి వారిచే భక్తి భజన సంకీర్తన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడును



# స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించేందుకు ముందుకు రాని చెయ్యి పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం చేసేందుకు చివ్వెంల మండలం శ్రేణులు సిద్ధం కావాలని,

భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, ప్రతినిధి, సూర్యాపేట జిల్లా...**

శనివారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం చివ్వెంల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సమయాల్లో వికలాంగులకు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల నుంచే వికలాంగులకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న 4016 రూపాయల పింఛను 6000కు పెంచుతామని ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ ను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను వేయించుకొని వికలాంగుల ఓట్లతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చకుండా , వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న తీరు బాధాకరమని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తాము అభినందిస్తున్నామని కానీ ,స్వతంత్ర భారతవనిలో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ స్థానిక సంస్థలు ఎన్నికలు రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు



ముందుకు రావడం లేదో తెలంగాణ వికలాంగుల సమాజానికి సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠంలో కూర్చోవడానికి ఆయన పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైన వికలాంగుల విషయంలో ఆయన ప్రస్తుతం ప్రవర్తిస్తున్న తీరును వెంటనే మార్చుకొని అసెంబ్లీ నీ ప్రత్యేకంగా సమావేశపరచి స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేలా చట్టం చేయడంతో పాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేల కృషి చేయాలని లేకుంటే అసెంబ్లీ ఎన్నికల హామీలు నెరవేర్చేంతవరకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు చెయ్యి పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీని ప్రభుత్వాన్ని అంతం అంతం చేసేలా చివ్వెంల నుంచే ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వెల్లడించారు సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మున్నా మధు యాదవ్ సంఘం జిల్లా నాయకులు వడ్డేపల్లి విజయ్ కుమార్ ఆరూరి బాబు బండారు నాగరాజు తదితరులు పాల్గొన్నారు......

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

## - మున్సిపల్ కమీషనర్ సి.ఏచ్. హన్మంత రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ రాష్ట్రములోనే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని ఈ పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణ మహిళలు బతుకమ్మ ఆడుటకు గాను అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ సి.ఏచ్. హన్మంత రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సద్దల చెరువు కట్టపై ,రైతు బజారు చౌరస్తా ,శంకర్ విలాస్ నుండి కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వరకు మరియు వివిధ వార్డు లలో బతుకమ్మ ఆడు ప్రాంతాలలో స్టోన్ డస్ట్ పోసి లెవెలింగ్ చేయుట లైటింగ్ ఏర్పాటు చేయుటతో పాటు చెర్వు లలోకి జనాలు పోకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సద్దుల చెరువు లోపల గల మెట్లకు మరియు రాజీవ్ చౌరస్తా లోని బతుకమ్మ విగ్రహానికి కలర్స్ వెయడం తో పాటు బతుకమ్మ నిమజ్జనానికి మహిళలు చెరువు లోకి దిగకుండా మున్సిపల్ పారిశుద్ధ్య,నీటి సరఫరా సిబ్బందిని నియమించినట్లు తెలిపారు, వీరి పై పర్యవేక్షణ చేయుటకు గాను జవాన్లను సూపర్ వైజర్లుగా నియమించామని అన్నారు. మహిళలు ఎవరు కూడా చెరువులోకి నేరుగా దిగవద్దని అన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో మద్దిరాల గ్రామపంచాయతీ ముట్టడి

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 21**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో గ్రామపంచాయతీ ముట్టడి జరిగినది మద్దిరాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో శనివారం మద్దిరాల గ్రామపంచాయతీ ముట్టడి చేశారు మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ కొడిశాల లింగయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 20న వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు పెంచాలని మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత కార్మికులతో పాటు కండరాల క్షీణత దారుల పెన్షన్ పెంచాలని అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాలు ముట్టడి చేయడం జరిగినది వికలాంగులకు 6000 మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు కల్లుగీత కార్మికులకు మరియు దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని 4000 కు పెంచాలని మద్దిరాల గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామికి మెమోరాండం ఎడం జరిగినదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాంపాక వెంకన్న భూతం లింగయ్య యాదవ్ తొట్ల లింగమ్మ కాటి లక్ష్మమ్మ మరియు వికలాంగులు వృద్ధులు వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్ పి ఆర్ హైస్కూల్లో ముందస్తు బతకమ్మ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో విద్యార్థినిలు రంగురంగుల పువ్వులను తీసుకువచ్చి అందంగా పేర్చిన బతుకమ్మలతో బతుకమ్మ బతుకమ్మ అంటూ బతుకమ్మ యొక్క విశిష్టత పై పాటల రూపకంగా పాడి ఆడి ఆనందాలను పంచుకున్నారు. ఉత్తమ బతుకమ్మలుగా పరిగణించబడినటువంటి బతుకమ్మలకు బహుమతులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వాస శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో సాంప్రదాయ పండుగ బతుకమ్మ అని రాష్ట్ర నలుమూలల పండగను వాడవాడలా పువ్వులతో జరుపుకునేటువంటి పండగ బతుకమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, వైద్యుల కృష్ణమూర్తి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# తమ్మర బండపాలెం హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, ప్రతినిధి,సూర్యాపేట జిల్లా, ...**

మన తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు వారసత్వానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ వేడుకలు ముందస్తు గా ఈరోజు ఘనంగా మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ్మర బండపాలెం హైస్కూల్ లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాట్లాడుతూ మన బతుకమ్మ పండగ వేడుకల గురించి , పువ్వుల యొక్క విశిష్టత, పిల్లలకు వివరిస్తూ, పిల్లలు మధ్య ప్రేమానురాగాలు, ఆధ్యాత్మిక చింతన, శారీరక మానసిక లక్షణాలను గురించి బతుకమ్మ పండుగ గొప్పదనం దాని యొక్క అనుబంధం మన పువ్వులకు, మనుషులు కు ఉన్న ప్రేమ, అనుబంధాన్ని పెంచుతుంది అని వివరించారు. అందుకే ఈరోజు సెప్టెంబర్ 20 వ తేదీ న శనివారం దసరా సెలవులు సందర్భంగా ముందస్తు గా మా పాఠశాల లో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, పిల్లలు అందరూ కలిసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మన తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ చిహ్నమైన బతుకమ్మ పండుగ విశిష్టత తో ప్రధానోపాధ్యాయులు రాజు సార్ వివరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడి బోయిన రాజు సార్, లక్ష్మీ నారాయణ, ఖన్నం సాహెబ్, ఎస్.ఎల్.ఎన్ ఆచార్య, ఫణి కుమార్ శర్మ, సాహెబ్ అలి, థామస్ రెడ్డి , రమీజ్, వెంకటేశ్వర్లు , సునిత , శవెంకటరమణ, బిందు లత, అనిత, మమత, రాము, విద్యార్థిని, విద్యార్థులు , పాఠశాల అటెండర్లు, తదితరులు పాల్గొన్నారు..ఉపాధ్యాయ బృందం, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులు వారి ప్రతిభను పువ్వులతో , బతుకమ్మ లను అందంగా ఆకర్షణీయంగా, అలంకరించి ఉపాధ్యాయులు తో కలిసి వారి ఆటపాటలతో అలరించారు....



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 21**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది మద్దిరాల మండల పరిధిలోని రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మలు పేర్చి కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం బతుకమ్మలను డప్పు చప్పులతో విద్యార్థులు నృత్యాలు చేస్తూ టపాసులు పేలుస్తూ గ్రామం ప్రక్కనే గల చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మద్దిరాల అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ లయన్స్ క్లబ్ సభ్యులు మాజీ వైస్ ఎం పీ పీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి సభ్యులు డైరెక్టర్ కుందూరు సురేందర్ రెడ్డి ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ జిలకర చంద్రమౌళి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ముత్తయ్య ను పాఠశాల సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది




# చేయూత పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల ముట్టడి

పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శులకు కి అందజేసిన చేయూత పెన్షన్ దారులసంఘంనాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 20**



మునగాల: మండల కేంద్రంలోని మునగాల గ్రామపంచాయతీ, రేపాల, సీతానగరం, బరాఖాతీ గూడెం, గ్రామాలలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఆదేశానుసారం చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేయడంజరిగింది. ఈసందర్భంగా రేపాల గ్రామంలో విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, మునగాల ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ సీతానగరం గ్రామ శాఖఅధ్యక్షులు వెంకటేశ్వర్లు, బరాఖాతిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,లు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వంఎన్నికలహామీలలో భాగంగా వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ నుండి 6000 రూపాయలు ఇస్తామని ఇతర చేయూత పింఛన్ దారులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం దారుణమని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్లు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం కి చేయూత పెన్షన్ దారుల ఆగ్రహం ఏందో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, నాయకత్వంలో ప్రభుత్వానికి రుచిచూయించడం చేయూత పెన్షన్ దారులు వెనుకాడబోరని ప్రభుత్వాన్ని ఎద్దేవాచేశారు. అనంతరం వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శుల,కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడంజరిగింది, ఈ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరిమహిళలు కల్లుగీత కార్మికుల, వితంతువులు, చేయూత పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా ప్రకృతిలో దొరికే పువ్వులను పూజించే పండుగ తెలంగాణలో మాత్రమే జరుపుకుంటామని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. ప్రకృతిలో దొరికే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగ. ఇది ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి మొదలు తొమ్మిది రోజుల పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని భావిస్తారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అందులో గౌరీదేవిని అలంకరించి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ తొమ్మిదో రోజున బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పార్వతి దేవిని ఆశీర్వాదం కోరడం ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడమని తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని వచ్చి ఒకచోట పెట్టి వాటి చుట్టూ చప్పట్లు కోలలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, ఎ సుష్మిత, ఎం రమ్య, పి స్రవంతి, అఫ్రీన్, జి బాలప్రభ, కె గౌతమి, జి లీనాశ్రీ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఖిలావరంగల్ నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎండి.ఇక్బాల్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని ఖిలావరంగల్ మండల నూతన తహశీల్దారుగా ఎండి ఇక్బాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ శ్రీకాంత్ వరంగల్ మండల తహశీల్దారుగా బదిలీ కాగా వరంగల్ తహశీల్దారుగా పనిచేస్తున్న ఎండి ఇక్బాల్ ఖిలావరంగల్ మండల తహశీల్దారుగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్ డి రమేష్, సీనియర్ అసిస్టెంట్ స్వర్ణ, ఆర్ఐ లు కీర్తన్, ఆనంద్, జూనియర్ అసిస్టెంట్లు, గ్రామ పరిపాలన అధికారులు, సిబ్బంది నూతన తహసీల్దార్ ఇక్బాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలి వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతను విజయవంతం నిర్వర్తించడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడం కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను బాలకార్మిక నుండి విముక్తి కలిగించడం జరిగిందని. అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎలువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిందిగా బాధ్యత విభిన్న శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యం పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు వినోద్ కుమార్, కుమారస్వామి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్స్ కల్యాణ, భాస్కర్, రవికుమార్, పేర్ ఎన్జీవో %౦% స్మాల్ ఎన్జీఓ కోఆర్డినేటర్లు శిరీష, మనోజ్ కుమార్, ముస్కాన్-%ఠ×% పోలీస్ డివిజన్ ఇంచార్జి %ఠ×౦% రాజన్ బాబు, రవికుమార్, సతీష్, చాంద్ పాషా, రమేష్, సిద్దయ్య లు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్. ఐ సుధాకర్, ఎస్సై భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రామారావు, హోమ్ గార్డ్ పాషా తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

- ఈనెల 22 నుండి వచ్చే నెల 3 వరకు ఉత్సవాలు
- విలేకరుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో వెల్లడి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయంలో ఈనెల 22 నుండి వచ్చేనెల 3 వరకు శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఈవో రామల సునీత వెల్లడించారు . ఈ మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న భేరి పూజ వచారోహణము కలశ స్థాపన నవరాత్ర వ్రతారంభం ఉంటుందని, 23న అన్నపూర్ణ అలంకారము 24న గాయత్రి అలంకారము 25న మహాలక్ష్మి అలంకారము 25న శ్రీ రాజరాజేశ్వరి దేవి లలిత మహా త్రిపుర త్రిపుర సుందరి దేవి అలంకారం 27న భువనేశ్వరి అలంకారము 28న భవాని అలంకారం రథోత్సవం ఉంటాయని తెలిపారు. అలాగే 29న సోమవారం మూలా నక్షత్రం పుస్తక రూపిని సరస్వతి పూజ 30వ తేదీన మహాష్టమి దుర్గాష్టమి శ్రీ భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవము సద్దుల బతుకమ్మ పండుగ మహా రాత్రి హవనము జాగరణ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా అక్టోబర్ 1న మహానవమి ఊస్మాండబలి పూర్ణాహుతి కార్యక్రమాలతో పాటు 2 తేదీన గురువారం విజయదశమి దసరా పండుగ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా 3తేదీ శుక్రవారం శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో పేర్కొన్నారు.. లక్షలాదిగా వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తోనోపునురి రి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి,ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ ,ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు,టీ అనంతుల శ్రీనివాసరావు, ఎస్ శ్రీధర్ రావు ,భోగా శ్రీనివాసరావు ,పార్నంది నరసింహామూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.




# పెన్షన్ పెంచకపోతే ఉద్యమాలు తప్పవు : అనిల్ మాదిగ

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 20.**

ముదిగొండ మండలం వల్లపురం, అమ్మపేట పంచాయతీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొద్దు అనిల్ మాదిగ మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో పెన్షన్ పెంచుతామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఇంకా నెరవేరలేదు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులను మోసం చేస్తున్నారు. మాట నిలబెట్టుకోకపోతే సీఎం రాజీనామా చేయాలి. లేకపోతే ఉద్యమాలు తప్పవు" అని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం వల్లపురం కార్యదర్శి గజ్జల అనిల్, అమ్మపేట కార్యదర్శి సన కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు జొన్నలగడ్డ నాగ, ఊటుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఫెడరేషన్ పేరును బదనాం చేస్తే సహించేది లేదు

**టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం శనివారం దేశాయిపేటలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలడుగుల సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా మూడవ మహాసభలు 5 జూలై 2025 న పోచం మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర జాతీయ కమిటీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

కానీ ఇటీవల ఒకే దినపత్రికకు చెందిన కొంతమంది విలేకరులుగా గత వారం రోజులుగా టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక అంటూ జిల్లా అధికారులను ప్రజాప్రతినిధులను విలేకరులను తప్పుదారి పట్టిస్తున్నట్లు సమాచారం. అలాంటి వారిని నమ్మకూడదని సహకరించవద్దని విజ్ఞప్తి. ఒకవేళ వారు జిల్లా కమిటీ వేసుకున్న ఆ కమిటీకి ఎటువంటి గుర్తింపు ఉండదని ఆ కమిటీ చెల్లదని రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాము. ఆ కమిటీ చెల్లదని కమిటీ పై చర్యలు కూడా తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించిన విషయాన్ని గమనించగలరు. ఈ సమావేశంలో టి డబ్ల్యు జేఎఫ్ కార్యదర్శి బొట్ల స్వామి దాస్ ఉపాధ్యక్షులు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి బావండ్లపెల్లి కిరణ్ కుమార్ రాంపల్లి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు పెండెం శ్రీనివాస్,సతీష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 20.**

ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టత, దాని చరిత్ర గురించి వివరించారు. బతుకమ్మ పండుగ సాంప్రదాయకంగా ప్రకృతి సృష్టికి, భూమి ఫలవంతమైన శక్తికి ప్రతీక. ఈ పండుగ ద్వారా యువతరం తమ సంస్కృతి మరియు సంప్రదాయాలను



తెలుసుకునే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయి మెరిట్ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ చురుగ్గా పాల్గొంటారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఇవి విద్యార్థులలో సామూహిక ఐక్యత, సహకార భావాన్ని పెంపొందిస్తాయని వారు వివరించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో అద్భుతంగా తయారు చేసిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ రకాల పూలు, విత్తనాలు, గింజలు ఉపయోగించి తయారు చేసిన ఈ బతుకమ్మలు, విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. పూలతో అల్లిన బతుకమ్మల చుట్టూ విద్యార్థులు ఆడిన బతుకమ్మ పాటలు, ఆటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. సంప్రదాయ బతుకమ్మ పాటలతో పాటు, పర్యావరణ పరిరక్షణ వంటి ఆధునిక అంశాలను ఎత్తి చూపే ప్రదర్శనలు కూడా విద్యార్థులు అందించారు. ఈ సంబరాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకొని ఆహ్లాదకరంగా మారింది. వేడుకలు విజయవంతం కావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలు పాఠశాలలో సంస్కృతి మరియు ఆధునిక విద్య రెండింటినీ సమన్వయంగా నేర్చుకుంటున్నారని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసారు. పాఠశాల వారు ఇలా సంస్కృతికి ముఖ్యమైన ఈ పండుగను నిలబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు.

# ముదిగొండ పిహెచ్‌సీలో ఆరోగ్య మహిళా - శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం

**ముదిగొండ, నీలగిరి వార్త సెప్టెంబర్ 20.**

ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం "ఆరోగ్య మహిళా %-% శక్తివంతమైన కుటుంబం" కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ సునయన (పిల్లల వైద్య నిపుణులు, సిహెచ్‌సి నేలకొండపల్లి), వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి పాల్గొన్నారు. వారు 50 మంది పిల్లలు, మహిళలకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, ఫార్మసిస్ట్ సత్యవతి, ఆర్‌బిఎస్‌కే వైద్యులు చంద్రప్రకాష్, అమూల్య తదితరులు పాల్గొన్నారు.



# పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.

శనివారం హన్మకొండ పరిధి బాలసముద్రం లోని పెట్ పార్క్ తో పాటు మార్కెట్ ప్రాంతం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ చెత్త సేకరణ వాహనాలకు టైం షెడ్యూల్ ను ఏర్పాటు చేసి సూచించిన సమయానికి వాహనాలు వచ్చి చెత్తను సేకరించే విధంగా స్ట్రీమ్ లైన్ చేయాలని వీధి వ్యాపారులు వ్యాపారాలు చేసుకొని వెళ్లి పోయే క్రమంలో పోగైన చెత్త వ్యర్థాలను అలాగే వదిలి వెళ్లిపోకుండా గార్బేజ్ లో వేసి వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని డ్రైన్ ల నుండి తొలగించిన వ్యర్థాలను 24 గం.లోగా తొలగించాలని బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద మొత్తంలో పూలను వినియోగిస్తారని మిగిలి పోయిన పూల వ్యర్థాలను సేకరించడం కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సేకరించి అట్టి ఉత్పత్తులతో కంపోస్టు ఎరువు తయారు చేసేలా చూడాలని బాలసముద్రం మార్కెట్ లో ఉత్పత్తి అయ్యే కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మార్కెట్ పక్కన గల రోడ్డు సమస్య గురించి టౌన్ ప్లానింగ్ అధికారులు రిపోర్ట్ అందజేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయండి

ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశంలో మంత్రి సురేఖ

ఎండోమెంటు భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాలి మంత్రి సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయాలని%ొ% అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ%ొ% ఎండోమెంటు కేసుల విషయంలో న్యాయవాదులతో ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని మంత్రి సురేఖ, ఎండోమెంటు శాఖ అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎండోమెంటు భూముల అన్యాక్రాంతానికి సంబంధించి కేసుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఎండోమెంటు ప్లీడర్ల పనితీరుపై మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములు కాపాడటంలో ఎందుకు జాప్యం జరుగుతుందని నిలదీశారు. తన ముందు వాదించినట్టు ఇక్కడ కోర్టులో వాదించలేకపోతున్నారని మంత్రి అడిగారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, యాదగిరిగుట్ట ఈవో వెంకటరావు, కమిషనర్లు క్రిష్ణ ప్రసాద్, క్రిష్ణవేణి, ఎండోమెంటు శాఖ గవర్నమెంటు ప్లీడర్(జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయి రెండు సంవత్సరాలు అయిందని... ఇప్పటికీ కేసులు ఏం గెలిచామో తెలియడం లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఇప్పటివరకు ఎన్ని కేసులు గెలిచామో వివరించాలని చెప్పారు. అసలు కేసుల విషయంలో అప్డేట్ కోసం అడిగితే%ొ% డిపార్టుమెంటులో ఎవరు చెప్ప లేకపోవడం... న్యాయ విభాగం అప్‌డేట్ చేయకపోవడం ఏంటని మంత్రి ప్రశ్నించారు. మన దేవుడి భూములు మనం దక్కించుకోవాలన్నారు. దూరదృష్టితో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ఏ కేసుల మీద న్యాయ పోరాటం చేశారో వాటిని పరిష్కరించడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయో మంత్రి సురేఖ న్యాయ వాదులను అడిగారు. అయితే, మంత్రి ప్రశ్నకు సమాధానంగా 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు ప్రభుత్వ ప్లీడర్లు వివరించారు. కేసుల్లో పురోగతికి సంబంధించిన అంశాలు, జడ్జిమెంట్ కాపీ ఎండోమెంటు శాఖ సెక్రటరీకి అందజేయాలని సూచించారు. ఎండోమెంటు డిపార్టుమెంటుకు సంబంధించిన కేసుల్లో రీట్ పడిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఎలా ముందుకు వెళుతున్నది వివరించాలని చెప్పారు. ఎండోమెంటు భూములు కాపాడటంలో వారిదే కీలక పాత్ర గుర్తు చేశారు. ఎండోమెంటు ట్రిబ్యూనల్ అపాయింట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్టీలకు సంబంధించిన కేసుల్లో గట్టిగా వాదించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆర్కియాలజీ డిపార్టుమెంటు దగ్గర వివరాలు



సేకరించాలనీ ఆ సమాచారంను సాక్ష్యంగా తీసుకోని వెళ్ళాలన్నారు. అందుకోసం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నియమించాలని చెప్పారు. దైవ చింతన కల్గిన వ్యక్తులు ఈ పనిలో నిమగ్నమైతే మంచిదని గుర్తు చేశారు. ఇంట్రిమ్ ఆర్డర్స్‌లో పురోగతి విషయంలోనూ మంత్రి, అధికారులు న్యాయ నిపుణులను అడిగారు. ఇట్రిమ్ ఆర్డర్స్ విషయంలో తమ డిపార్టుమెంటును అలర్ట్ చేయకపోతే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎండోమెంటుఉన్నతాధికారులు లేవనెత్తడంతో వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొవడానికి ఒక మెకానిజం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుకు ఏం చేస్తే బాగుంటుందో తరువాతి సమావేశంలో తెలపాలన్నారు. ఎండోమెంటు కేసుల్లోని కంటెప్ట్ ఆఫ్ కోర్టు అంశాలు తీవ్రంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటి విషయంలో గౌరవ హైకోర్టులను పిలిచేదాకా ఎందుకు తీసుకెళ్ళాలని మంత్రి అడిగారు. ఈ విషయంలో న్యాయ విభాగ టీం, వారి కింద వ్యవస్థ సరైన టైంలో ఎండోమెంటు ఉన్నతాధికారులను అలర్ట్ చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. భూములకు సంబంధించిన అంశాలు, టెంపుల్ ఎంప్లాయిస్ సర్వీసు వ్యవహారాలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే మన డిపార్టుమెంటుకు అనుకూలంగా వస్తాయని తెలిపారు. అయితే, వచ్చిన ఆర్డర్స్ ను అమలు పరిచేందుకు కూడా ఒక వ్యవస్థ ఉండాలని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రికి చెప్పగా. అందుకు కావాల్సిన పనులు చేయాలన్నారు. సివిల్ సప్లయ్ డిపార్టమెంటులో ఉన్న మాదిరిగా ఉండాలన్నారు. కౌంటర్లు వేయడంలో కూడా ఏమాత్రం నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కింది స్థాయి ఈవోలు కూడా అందుకు సహకరించాలన్నారు. ఎవరైనా సహకరించకపోతే ఎండోమెంటు సెక్రటరీ దృష్టికి తీసుకురావాలన్నారు. దేవుడి భూముల జోలికిస్తే పీడీ యాక్టులు పెట్టేందుకు వెనకాడొద్దని అధికారులకు చెప్పారు. ఎండోమెంటు చట్టం మీద అధికారులకు ట్రైనింగు క్లాసులు నిర్వహించాలని మంత్రి చెప్పారు. జిల్లాకో లీగల్ ఆఫీసుర్ను నియమించాలని అన్నారు. హైకోర్టుకు కూడా లైజన్ ఆఫీసర్ ను నియమించాలని. ఈవోల నుంచి ఒకరు ఉండాలని న్యాయ విభాగ టీం సూచించగా మంత్రి అనుమతించారు. వెంటనే అందుకు సంబంధించిన ప్రపోజల్ తనకి పంపించాలని పేర్కొన్నారు.

## బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీకి ఘన ఆరంభం

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 20:

స్థానిక దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో 22వ తేదీన జరగనున్న ఫ్రెషర్స్ పార్టీకి శుభారంభం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు అద్భుతమైన స్వాగత వేదికను సిద్ధం చేసి, స్నేహపూర్వక వాతావరణంలో ఫ్రెషర్స్ పార్టీ జరపబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఫ్రెషర్స్ పార్టీకి సంబంధించిన ప్రత్యేక ఫ్లెక్స్‌ను ఆవిష్కరించడం విశేషం. ఈ వేడుకలో కళాశాల అధిపతి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ గారు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని, కళాశాల విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక




కార్యక్రమాలలోనూ ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య గారు, విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, సోమశేఖర్ నవీన్, వెంకటరావు , శ్రావణి రేహమతి సాదిక్ పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఫ్రెషర్స్ మరియు సీనియర్స్ కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

## ట్రంప్ విధానాలతో బెంబేలెత్తుతున్న భారత విద్యార్థులను ఆదుకోవాలి

వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్ వన్ %దీ% వీసాపై బాంబు పేల్చిన ట్రంప్ లక్ష డాలర్లు అమెరికా ఇండియన్ కరెన్సీ 88 లక్షలు కంపెనీకి కట్టాలి లేని పక్షంలో వారి యొక్క వీసా రద్దు అనడం విడ్డూరంగా ఉన్నదని రాజనాల అన్నారు. పీఎం నరేందర్ మోడీ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా కంపెనీలను ఇండియాకు వెంటనే ఆహ్వానించాలి కంపెనీలకు ఆ కంపెనీలకు టాక్స్ మినహాయించాలి వారికి ఫ్రీగా స్థలాలను కేటాయించాలి రాజనాల సూచన అమెజాన్ లాంటి కంపెనీలను వస్తువులపై ఇండియా ప్రజలు తక్షణమే బహిష్కరించాలి అప్పుడే రోనాల్డ్ ట్రంప్ మెడల్వంచవచ్చు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల అన్నారు.

## అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఇసుక వనరులు, ఇతర గనుల వివరాల సర్వే రిపోర్టులు తయారు చేసి అందించాలి

డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్-20:

అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని, పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. ఏ. శ్రీనివాస్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ ఓరుగల్లు గడ్డ మీద నేటి నుంచే బతుకమ్మ సంబురాలు

ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క

రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు మంత్రి సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ ఓరుగల్లు గడ్డ మీద నేటి నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి... రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందిందన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్స్ సిటి లిగ్ పోటీల లో కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్, విద్యార్థినిలకు బంగారు వెండి పతకాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈ నెల జి, డబ్ల్యూ యమ్. సి. ఇండోర్ స్టేడియం, వరంగల్ జిల్లా లో, హన్మకొండ కిక్ బాక్సింగ్ అసోషియేషన్ ఆద్వర్యంలో ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ (ఉమెన్స్ సిటి లిగ్) చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు గాను 18 జిల్లాల నుండి 370 హజరు అయినారు.ఇందులో వరంగల్ జిల్లా కివి పబ్లిక్ స్కూల్, కరిమాబాద్ విద్యార్థిని విద్యార్థులకు పాయింట్ ఫైట్ విభాగంలో, లైయిట్ కాంటాక్ట్ ఫైట్ విభాగంలో,మ్యూసికల్ కటాస్ విభాగంలో బంగారు వెండి కాంస్య పథకాలు సాదించడం జరిగినది.వీరిలో 1. ఈ.ఆశ్రిత 2. యమ్.నిత్య,3. యం.డి. సోనమ్, 4. యండి. సనమ్ 5. ఇ. హిమ తెజశ్రీ 6. వెండి పథకాలు 6. జి. మైతిలి, 7.టి. భవ్య, 8.టి. మాలవిక 9. ఏ.చందన 10. ఆర్. దిక్షిత కాంస్య పథకాలు సాదించారు వీరిని కివి పబ్లిక్ స్కూల్, కరిమాబాద్ ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదెవర ప్రవీణ్ కుమార్, లు కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ. రణదీప్, జి.వైష్ణవి పి. దేవాదాసు విద్యార్థులను అభినందించినట్లు కివి పబ్లిక్ స్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, తెలియజేశారు.




## ఏఐ యుగంలో కూడా బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత ఎంపీ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) యుగములో కూడా తెలంగాణ సంస్కృతిలో అత్యంత ప్రాధాన్యత గల బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని హనుమకొండ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో మహిళా గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు డాక్టర్ కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచం ఏఐ యుగములో పయనిస్తున్నప్పటికీ తరతరాలుగా వారసత్వంగా వస్తున్న మన సంస్కృతి సాంప్రదాయాలను ముఖ్యంగా తెలంగాణలో బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని ఆడబిడ్డలు అందరూ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగని ఆమె అన్నారు, కేవలం భారతదేశమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ బతుకమ్మకు గుర్తింపు ఉన్నదని, ముఖ్యంగా వరంగల్ ప్రాంతానికి అత్యంత ప్రాధాన్యత ఉందని రాణి రుద్రమదేవి ఏలిన ఈ గడ్డమీద మహిళలు ఎంతో ధైర్యంగా ముందుకు పోతున్నారన్నారు. మహిళా సాధికారత సాధించడంలో వరంగల్ ముందు వరసలో ఉందన్నారు. ఇక్కడి పరిపాలకులు అందరూ మహిళలే ఎక్కువగా ఉన్నారన్నారు. కలెక్టర్లు, ఎంపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతరత్రా పరిపాలన అధికారులుగా మహిళలు ఎక్కువగా ఉన్నారని ఆమె అన్నారు. ఇటీవల గోవలో జరిగిన ఓ సదస్సులో మహిళా సాధికారిక పై ప్రసంగించడం జరిగిందని, వరంగల్ మహిళలు సాధికారిక సాధించడానికి రాణి రుద్రమదేవి ఆదర్శమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్టార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో అత్యంత ప్రాధాన్యత గల బతుకమ్మకు తెలుగు మహిళలు ఎంతో గొప్పగా జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ బి రమ, డాక్టర్ సుకుమారి మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతికి గొప్ప నిదర్శనమని వారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ తెలుగింటి మహిళలు ఎంతో ఆనంద ఉత్సవాలతో జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగని ఈ సాంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం కళాశాలలో కొనసాగిస్తున్నట్లు ఆమె అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, మహిళా గ్రీవెన్స్ సెల్, సాంస్కృతిక కమిటీ అధికారులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మార్కండేయనగర్ శాత్రాజుపల్లి అంగన్వాడి సెంటర్ లో పోషణ మాస ఉత్సవాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం మార్కండేయనగర్ శాత్రాజుపల్లి అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ సౌందర్య అంజమ్మ సూపర్వైజర్ ఆదేశాల మేరకు పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా అంగన్వాడి స్కూల్లో బతుకమ్మ వేడుకలు జరిగినవి పోషణ మాస సందర్భంగా పౌష్టికాహారాలు తీసుకోవాలని అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు చిన్న పిల్లలకు ప్రత్యేక పోషణ ఆహారం పోషణ ఆహారాలతో కలిగి ఉంటదని ఇట్టి పోషణ హారం తీసుకోవాలని అంగన్వాడి టీచర్ జ్యోతి తెలిపారు శాత్రాజుపల్లి అంగన్వాడి టీచర్లు అరుణ జ్యోతి లక్ష్మీనరసమ్మ ఆయాలు తదితరులు పాల్గొన్నారు మరియు బతుకమ్మ ముందస్తు ఉత్సవాలు నిర్వహించారు ఇందులో పాల్గొన్న తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్లు కే.జ్యోతి అరుణ ఆయ జ్యోతి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జిఎం రాధాకృష్ణను కలిసిన కమిషనర్ రాజలింగు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మందమర్రి పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఏరియా జిఎం రాధాకృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా జిఎం రాధాకృష్ణ ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా సింగరేణి అధికారులు మున్సిపాలిటీ అధికారులు కలిసి సమన్వయంతో ముందుకు సాగుతామని అన్నారు.



# సుబ్రమణ్యం సేవలు మరువలేనివి - జిఎం ఎన్. రాధాకృష్ణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మందమర్రి కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ కొత్తగూడెం జనరల్ మేనేజర్ డి.వి.సుబ్రమణ్యంలను ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ నెల ఆఖరున పదవి విరమణ చెందుతున్న సందర్భంగా శనివారం ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఎన్. రాధాకృష్ణ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుబ్రహ్మణ్యానికి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాధాక్రిష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా సుబ్రమణ్యం వారి కుటుంబ సభ్యుల జీవనం సాగాలని అన్నారు. సింగరేణికి సుదీర్ఘకాలం పాటు సేవలు అందించిన సుబ్రమణ్యం సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.జీ.ఎం (ఈ%ఎం) బాలాజీ భగవతి, కేకే ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఎస్.కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, డి.జీ. ఎం వర్క్ షాప్ దూప్ సింగ్, ఎస్.ఇ ఐ.ఇ.డి కె.కిరణ్ కుమార్, డీ.జీ.ఎం ఎఫ్ %ఏ ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, క్వాలిటీ అధికారి ప్రదీప్, ఐ.టి డిప్ మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు.



# మహీధర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వార్షిక జనరల్ బాడీ సమావేశం పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి

నీలగిరి వార్త ఎల్లారెడ్డి

మైదార ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వార్షికోత్సవం సమావేశంలో పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ మైదర కంపెనీ వ్యవసాయం మరియు వేట మరియు సంబంధిత సేవా కార్యకలాపాలలో పాల్గొంటుంది మహీధర కంపెనీ లక్ష్యం రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం అని చెప్పడం జరిగింది....




# సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా బతుకమ్మ సంబరాలు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :



మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా సోమవారం సాయంత్రం ఫ్యామిలీ డే బతుకమ్మ ఆట పాట సంబరాలను నిర్వహిస్తున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ రాధాక్రిష్ణ, సేవ సమితి అధ్యక్షురాలు వాణి రాధాకృష్ణలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఫ్యామిలీ డే కార్యక్రమంలో ఆరుగురికి మించకుండా గ్రూప్ డాన్సులు, బాల్ ఇన్ బాస్కెట్, ఉత్తమ బతకమ్మలకు బహుమతులు, గ్లాస్ ఆన్ హెడ్, మ్యూజికల్ బాల్ ఆటపాటలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో ఉద్యోగుల భార్య వారి పిల్లలు, సింగరేణి సేవా సమితి సభ్యులు, మహిళ క్లబ్ సభ్యులు పట్టణ పరిసర ప్రాంతాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని కలిసిన శ్రీశైలం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం హైదరాబాద్ లో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని శనివారం కలిసారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతు జిల్లాలో గొర్రెలు, మేకలు కాపరుల పై అటవీశాఖ అధికారులు వేధింపులకు పాల్పడుతు దాడులు చేస్తున్నట్లు లేఖ రాస్తూ మంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గొర్ల మేకలను మేపేందుకు అడవిలోకి అనుమతులు ఇవ్వాలని అడవిలోకి అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో గొర్ల మేకల వృత్తిదారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ గొర్ల మేకల కాపరులపై అటవీ అధికారులు దాడులు నిలిపివేసి గొర్లు అడవిలో మేతకు అనుమతించేలా చర్యల చేపట్టాలని జిల్లా అటవీ (డి.ఎఫ్.ఓ) అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని అందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గొల్ల కురుమల భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపు కోసం ముఖ్యమంత్రితో మాట్లాడుతానని చెప్పినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, వెల్ది సాయి తదితరులు ఉన్నారు.



# వేములవాడ రాజన్న సన్నిధిలో తెలంగాణా జైల్లా శాఖ డీజీపీ సౌమ్య మిశ్రా

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని తెలంగాణ డీజీపీ సౌమ్య మిశ్రా దర్శించుకున్నారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు ముందస్తుగా ఆలయానికి రాగానే అర్చకులు వేదపండితులు సస్తితో స్వాగతం పలికారు అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం అందజేశారు ఆలయ స్వామివారి శేషవస్త్రం అమ్మవారి వస్త్రం లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు వారి వెంట జైల్ల శాఖ డిఐజి సంపత్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే వేములవాడ ఎస్పీ శేషాద్రిన్ రెడ్డి ఎస్ఐ ఎల్లగౌడ్ ఆరీఎస్ఐ రాజు ఆలయ పర్యవేక్షకులు నాగురి నరేందర్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ జూనియర్ అసిస్టెంట్ సింహాచారి ఆలయ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయానికి శృంగేరి జగద్గురువులకు ఆహ్వానం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈఓ రమాదేవి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



దక్షిణ కాశీగా ఖ్యాతిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి మరియు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని రావలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న ఆలయ ఈఓ రమాదేవి ఆలయ ఇన్చార్జ్ స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ చంద్రగిరి శరత్ శృంగేరి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మతో కలిసి శృంగేరి జగద్గురు మహాస్వామి వారిని పీఠాధిపతి స్వామివారిని శ్రద్ధతో కలిశారు సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విస్తరణ పనుల పురోగతిపై వివరాలు అందజేసి స్వామివారికి అధికారిక ఆహ్వాన పత్రికను సమర్పించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో జరుగుతున్న పనుల తీరుతెన్నుల గురించి కూడా వివరించారు శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహాస్వామి పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామివార్ల ఆహ్వానాన్ని ఆమోదించి తమ ఆశీస్సులు అందజేశారు. రాబోయే మాసంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధి విచ్చేసి భక్తులను ఆశీర్వదిస్తానని వారు హామీ ఇచ్చారు ఇట్టి ఆలయ ఈ ఓ రమాదేవి ఆలయ అధికారులు పూజారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో రియాల్టర్ సిరిగిరి రమేష్ హత్య కేసు నమోదు వేములవాడ ఏఎస్పి శేషాద్రినిరెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణానికి అంబేద్కర్ నగర్ చెందిన సిరిగిరి అనిల అను ఆమె పిఎస్ కు వచ్చి దరఖాస్తు ఇచ్చింది తన భర్త అయిన సిరిగిరి రమేష్ వృత్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం అను అతడిని 19 శనివారం రోజున ఉదయం సుమారు పది గంటలకు ప్రాంతంలో ఫ్లాట్ విషయం గురించి మాట్లాడుకుందాం అని వేములవాడ పట్టణానికి చెందిన ఎర్రండి వెంకటేష్ అను అతడు ఇంటి నుండి తీసుకొని వెళ్ళినారు రాత్రి కూడా తన భర్త ఇంటికి రాలేదు ఈరోజు ఉదయం 9 గంటల ప్రాంతంలో తనకు వరుసకు తమ్ముడు అయిన బత్తుల కృష్ణ అను అతడు ఫోన్ చేసి నా భర్తను నంది కమాన్ దగ్గరలోని నందీశ్వర వెంచర్ లో ఎవరో హత్య చేసినారు అని తెలుపగా తాను వచ్చి చూసేసరికి తన భర్త చనిపోయి ఉన్నాడు తన భర్త మరణం విషయంలో నాకు ఎర్రండి వెంకటేష్ సిరిగిరి మరలి రాధాకృష్ణ శేషగిరిరావు రాము పాస్టర్ వేణు కుంటయ్య గంగయ్య మరికొంతమందిపై అనుమానం కలదు అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు ఇట్టి సిఐ ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఘనంగా ఉత్సవాలు పాఠశాల కమిటీ గర్లకుర్తి వెంకన్న మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే వివిధ రకాల పువ్వులను సమకూర్చి గౌరీదేవిని పూజించు కుంటాం అని వేములవాడలో సప్త మాత్రికలకు గుర్తుగా ఏడవ రోజు సద్దుల బతుకమ్మను జరుపుకుంటాం అని అలాగే పాఠశాల సభ్యులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ బతుకమ్మ ఆడటం సైంటిఫిక్ తో కూడినది అని అలాగే రమాదేవి గమాట్లాడుతూ భాద్రపద అమావాస్య నుండి మొదలుకొని నవరాత్రులు దుర్గాదేవి మాతాజీ మాట్లాడుతూ బతుకమ్మ ఆనగా బతుకు నిచ్చేది వివిధ రకాల పువ్వులను పూజిస్తూ వాటిలో ఉండే ఔషధ గుణాల వలన బతుకమ్మను నీ టితో నిమజ్జనం చేయడం వలన నీరు శుభ్రం అవుతుంది అని వివరించారు అలాగే పాఠశాల ప్రధానాచార్యులు మ్యాన రాంప్రసాద్ మాట్లాడుతూ పూర్వం ధర్మాంగుడు అనే రాజు అతని భార్య సత్యవతి గౌరీదేవిని వివిధ రకాల పువ్వులను తెచ్చి కొలిచారు దీనితో బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింది అని తెలిపారు కార్యక్రమంలో విద్యార్థులు మాతాజీలు పోషకులు ఎంతో ఉత్సాహంతో బతుకమ్మ పాటలను పాడుతూ బతుకమ్మను ఘనంగా నిర్వహించు కోవడం జరిగిందిఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు యాచమనేని శ్రీనివాస్ రావు పాఠశాల కార్యదర్శి మోటూరి మధు మరియు పాఠశాల సమితి కార్యదర్శి గర్లకుర్తి వెంకన్న మరియు పాఠశాల సమితి కమిటీ సభ్యులు పురాణం రామ పాఠశాల పూర్వ ప్రధాన ఆచార్యులైన ఉప్పుల విజయ మాతాజీ రమాదేవి మాతాజీ మరియు ఆరిఎస్ఎస్ కార్యకర్త నంది శివ పాఠశాల విద్యార్థులు మాతాజీలు ఆచార్యులు పోషకులు పాల్గొన్నారు అని పాఠశాల ప్రధానాచార్యులు మ్యాన రాంప్రసాద్ తెలిపారు.

# గైదిగుట్టతండా చింతామణి తండా అంగన్వాడీ కేంద్రాలలో పోషణ ఉత్సవాలు

## ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని గైది గుట్ట తండా మరియు చింతామణి తండాలో పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగింది ఇందులో భాగంగా గర్భవతులకు బాలింతలకు సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగింది పౌష్టికాహారం లోపం వలన పిల్లలు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది పౌష్టికాహారం లోపం వలన పిల్లల పెరుగుదల ఆగిపోయి కుంటుపడుతుందని మంచి పోషకాహారం తీసుకున్న ట్లయితే పిల్లల అభివృద్ధిలు అనగా శారీరక మానసిక సృజనాత్మకత సామాజిక భావోద్వేగా అభివృద్ధిలు ఈ దశలో ఎక్కువగా ఉంటాయి కాబట్టి గర్భవతి గర్భం మొదలైనప్పటి నుంచి మంచి పోషకాహారం తీసుకున్నట్లయితేపిల్లల్లో ఈ ఐదు అభివృద్ధిలలో ఎక్కువగా అభివృద్ధి చెందుతాయని అని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల నిర్మల ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు మరియు గర్భిణీ స్త్రీలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలి వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతను విజయవంతం నిర్వర్తించడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడం కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను చాకిరీ నుండి విముక్తి కలిగించడం జరిగిందని. అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యం పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్స్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు వినోద్ కుమార్, కుమారస్వామి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్స్ కల్పనా, భాస్కర్, రవికుమార్, షేర్ ఎన్జీఓ %ఙ% స్కోప్ ఎన్జీఓ కోఆర్డినేటర్లు శిరీష, మనోజ్ కుమార్, ముస్కాన్-%శ×% పోలీస్ డివిజన్ ఇంచార్జి %హ×ం% రాజన్ బాబు, రవికుమార్, సతీష్, చాంద్ పాషా, రమేష్, సిద్దయ్య లు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్. ఐ సుధాకర్, ఎస్సై భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సముద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రామారావు, హెూమ్ గార్డ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితులు బ్రహ్మశ్రీ సుద్దాల ప్రవీణ్ ఆచార్యకు పురోహిత స్మార్త అవార్డు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కు చెందిన ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితులు, బ్రహ్మశ్రీ సుద్దాల ప్రవీణ్ ఆచార్య విశిష్ట సేవలకు గాను "పురోహిత స్మార్త" అవార్డు లభించింది. విల్లుపురం తమిళనాడు కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్ అండ్ ఎ స్పిరిట్యుయల్ ఆస్ట్రాలజర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్లోని ఎ పుష్పరాజ్ కన్వెన్షన్ హాల్లో శనివారం '6వ ఇంటర్నేషనల్ ఎ స్పిరిట్యుయల్ ఆస్ట్రాలజికల్ కాన్ఫరెన్స్, ఐకానిక్ అవార్డ్స్ తెలంగాణ - 2025' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జె. విశ్వనాథన్ చేతుల మీదుగా, పలువురు ప్రముఖ పండితుల సమక్షంలో సుద్దాల ప్రవీణ్ ఆచార్య గారిని శాలువాతో సత్కరించి "పురోహిత స్మార్త" బిరుదును అందజేశారు.




## ఈ చలాన్‌తో దొరికిపోయిన ఇద్దరు చైన్ స్నాచర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఓ మహిళ మెడలో నుంచి గోలుసును ఈజీగా చోరీ చేసిన దొంగలు ఈ చాలాన్‌తో దొరికిపోయారు. ఈ ఘటన కామారెడ్డి పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. గురువారం సాయంత్రం గాంధీనగర్ కాలనిలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి అనసూయ అనే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లారు. అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ సమయంలో సిసి కెమెరాలో రికార్డ్ అయిన దృశ్యాలను పరిశీలించగా పాక్షికంగా బైకు నంబర్ లభించింది. బైక్ నంబర్ ఆధారంగా తనిఖీ చేయగా ఆ బైకుపై ట్రాఫిక్ ఉల్లంఘన జరిమానా లభ్యమైంది. సిసి కెమెరాలో రికార్డయిన ఫోటో ఆధారంగా రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డిగా పోలీసులు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా బాబాగౌడ్ అనే వ్యక్తితో కలిసి చోరీ చేసినట్టుగా ఒప్పుకున్నాడు. శనివారం ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్టుగా ఏఎస్పీ తెలిపారు. అయితే నిందితులు ఫేక్ నంబర్ ప్లేట్ తో బైక్ వాడినట్టు గుర్తించామన్నారు. నిందితుల నుంచి 3 తులాల బంగారు గొలుసు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ నరహరి, ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## వేయి స్తంభాల గుడి ఆవరణలో బతుకమ్మ ఏర్పాటును పరిశీలించిన

### ఎమ్మెల్యే నాయిని, మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గ పరిధి వెయ్యి స్థంభాల ఆలయం లో ఆదివారం జరుగనున్న రాష్ట్ర స్థాయి బతుకమ్మ ప్రారంభోత్సవం వేడుకలు నిర్వహించనున్న దృష్ట్యా చేస్తున్న ఏర్పాట్లను శనివారం క్షేత్ర స్థాయి లో స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేసిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ బల్దియా ఈ ఈ రవి కుమార్ డి ఈ సారంగం ఏ ఈ లు హరికుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువతకు అండగా తుపాకుల ఎలగొండ స్వామి

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 20.**

ముత్తారం గ్రామానికి చెందిన లంజపల్లి ఉదయ్ (సంజీవరావు కుమారుడు) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థిక సహాయం కోసం చూస్తున్న ఉదయ్‌కు, తుపాకుల ఎలగొండ స్వామి అండగా నిలిచారు. ఉదయ్ తన పరిస్థితి గురించి ఎలగొండ స్వామికి చెప్పగా, ఆయన వెంటనే స్పందించారు. "నేను ఉన్నాను, ధైర్యంగా ఉండు" అని భరోసా ఇచ్చారు. ఉదయ్ చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని మాటిచ్చారు.

ఎలగొండ స్వామి తీసుకున్న ఈ నిర్ణయం ఆయనకు యువత పట్ల ఉన్న గౌరవాన్ని, మానవత్వాన్ని చూపిస్తుంది. ఈ సహాయంతో ఉదయ్ కుటుంబం ఎంతో ఆనందం వ్యక్తం చేసింది.



## రాజ్ భవన్లో గవర్నర్ ని కలిసిన టీఎజేఎ-ఎన్ యు జే (ఐ) ప్రతినిదులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

హైదరాబాద్లోని రాజ్ భవన్లో శనివారం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఎ), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా(ఎన్యూజే (ఐ) ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ను వారు శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుల సమస్యలపై గవర్నర్తో కాసేపు చర్చించారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారు. గనర్నర్ ను కలిసిన వారిలో ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియా మాజీ సభ్యులు, ఎన్ యు జే (ఐ )మాజీ చైర్మెన్, టీ జే ఎ, జాప్ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్, ఎన్ యుజే(ఐ)ఉపాధ్యక్షులు, టీ జే ఎ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కార్ రాజేందర్ నాథ్, టిజేఎ అధ్యక్షులు కదిరి వెంకట రమణ రావు, ప్రధానకార్యదర్శి ఎం.ఆర్ గౌరీ వున్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన

### టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా.

**నీలగిరి వార్త,**



ఆదివారం నుండి ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని తెలిపిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కష్టాలనుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను ప్రార్థించిన శ్రీనివాస్ గుప్తా

## 40వ డివిజన్లో నూతనంగా ఏర్పాటైన కాలనీల మౌలిక వసతుల కృషి కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డివిజన్లో నూతనముగా వెలుస్తున్న కాలనీలలో నివసించే ప్రజలకు మౌలిక సదుపాయములు కల్పించడానికి తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శనివారం రోజున డివిజన్లోని ఉప్పరోనికుంట వద్ద నూతనంగా మూడు సంవత్సరాల క్రితం ఇల్లు కట్టుకున్న ప్రజలు తమ ప్రాంతంలో మంచినీరు డ్రైనేజీలు మొరం రోడ్డు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కి వినతిపత్రం ఇచ్చినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఉప్పరోనికుంట ప్రాంతంలో నివసించే ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం ఫ్లోరైడ్ వాటర్ గా ఉన్న బోర్ వాటర్ ను ఉపయోగించడం వలన ఇంటిలోని వస్తువులతో పాటు ఇంటి కుటుంబ సభ్యులు అనారోగ్యమునకు గుర వుతున్నారని వారికి మిషన్ భగీరథ నీటిని అందించుటకు మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయి సహకారంతో పైప్ లైన్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు అయినాయని త్వరలోనే కార్యరూపం దాల్చుతుందని ఇచ్చటి ప్రజలకు ఫ్లోరైడ్ బాధలు తప్పుతుందన్నారు ఇట్టి ప్రాంతంలో డ్రైనేజీలు మొరం రోడ్డు వేయు టకు మేయర్ కమిషనర్ దృష్టికి తీసుకు వస్తానని ఆయన అన్నారు వినతిపత్రం ఇచ్చిన వారిలో కంచమల్లయ్య సుతారి కనకయ్య మొగుళ్ళ రాజకుమార్ తిప్పని కుమార్ లు ఉన్నారు



## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరు అయ్యాయి. శనివారం హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు 6 లక్షల 87 వేల 500 రూపాయల విలువగల చెక్కులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది నిరుపేదల ఆరోగ్యాలకు సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తుందన్నారు. ఎక్కడా కూడా పేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దనే సదుద్దేశ్యంతో ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తుందని చెప్పారు. నిరుపేదలకు సాయం చేసేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎంపీ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయంలో రేషన్ కార్డుల పంపిణీ!!

### సిబ్బంది నిర్లక్ష్యం ఇంటింటికి పంపిణీ చేయని వైనం!!

### కార్యాలయాల కె పరిమితమవుతున్న సచివాలయ సిబ్బంది.

### లబ్ధిదారులకు తప్పని తిప్పలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించినప్పటికీ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా లబ్ధిదారులను సచివాలయానికి రప్పిస్తున్న సంఘటనలు లేకపోలేదు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని పలు సచివాలయాల్లో రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు బాధ్యతలు తీసుకున్న సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయకుండా సచివరానికి రప్పించుకొని సచివాలయంలో ఇస్తున్న సంఘటనలు తేటతెల్లమవుతున్నాయి. కొన్ని సచివాలయాల్లో రేషన్ కార్డులకు ఇంటి పన్నులకు ముడి పెడుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. శనివారం చీడికాడ సచివాలయంలో రేషన్ కార్డులను పంపిణీ చేయాల్సిన వెల్ఫే అసిస్టెంట్ మహిళా పోలీస్ లబ్ధిదారులను సచివరానికి రప్పించుకొని పంపిణీ చేస్తున్న దృశ్యం విలేకరుల కంటబడింది. ఈ విషయమై విలేకరులు సిబ్బందిని అడగగా మేము వెళ్లే వరకు ఆగడం లేదు సచివాలయానికి వస్తున్నారు. అందుకే ఇక్కడ ఇస్తున్నాము అనడం గమనార్హం. సిబ్బంది ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాల్సిన కార్డులను గ్రామాల్లో వీధుల్లో తిరిగేందుకు ఇబ్బంది అని భావించి లబ్ధిదారులను సచివాలయానికి రప్పించుకొని పంపిణీ చేస్తున్నారు. ఇందులో చిత్రమ్ ఏమిటంటే లబ్ధిదారు ఫోను పట్టుకుంటే మహిళా పోలీస్ ఫోన్ లో మాట్లాడడం గమనార్హం. ఫోను వస్తే ఫోను మాట్లాడేందుకు లబ్ధిదారుని చేత ఫోను పట్టించుకోని మహిళా పోలీస్ మాట్లాడడం చూస్తుంటే ఆమె విధి నిర్వహణ ఎంత బాగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకు విధుల్లో చేరిన ఉద్యోగులు అదే ప్రజలచే పనులు చేయించుకోవడం ఫోన్లు చేత పట్టించుకోని మాట్లాడటం చూస్తుంటే వారి విధినిరమణ ఎట్లా ఉందో ఇట్టే అర్థమవుతుంది. జిల్లా అధికారులు మంత్రులు సైతం తమకు వచ్చిన ఫోను తామే మాట్లాడుతారు. కానీ పక్కన ఉన్నవారు పట్టుకుంటే మాట్లాడిన సంఘటనలు ఎక్కడా కనిపించవు, అది చూడాలంటే చీడికాడ సచివాలయంలో దర్శనమిస్తుంది. ఇటువంటి సిబ్బందిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## పాఠశాల ఆవరణలో పచ్చదనం తప్పనిసరి ప్రత్యేక అధికారి మూర్తి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

పాఠశాల ఆవరణలో పచ్చదనం తప్పనిసరిగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా పౌరసపరుల శాఖ అధికారి మూర్తి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చీలికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ప్లాస్టిక్ నిరోధానికి గాను ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తుందని ఆ లక్ష్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు. వినియోగదారులు ప్లాస్టిక్ నిరోధించేందుకు కృషిచేసి గుడ్డ సంచులను వినియోగించాలన్నారు. వ్యాపారులు ప్లాస్టిక్ సంచులు ఇచ్చినట్లయితే వాటిని తిరస్కరించి సొంతంగా సంచులు తీసుకువెళ్లి వాటిని తెచ్చుకునేందుకు ప్రయత్నించాలని అలాగే ప్లాస్టిక్ బాటిల్స్ ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమ సుందర రావు, చీడికాడ ఎస్సై బి సతీష్, ఉపాధి హామీ పథకం ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## స్వచ్ఛ ఆంధ్ర లో ప్రజలు భాగస్వామ్యం కావాలి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.కొవ్వూరు పట్టణం పి ఎమ్ఎమ్ఎమ్ఎమ్ హై స్కూల్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం శనివారం జరిగింది ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి కూటమి నాయకులు హాజరయ్యారు. ముందుగా కొవ్వూరుపురపాలక సంఘం కమిషనర్ గ్రంధి సందీప్ ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. మెప్మా వారి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త, వ్యర్థాలు నుండి సేంద్రీయ ఎరువుల తయారు చేసే విధానాన్ని తెలియజేశారు.

అనంతరం శాసనసభ్యులు పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువుల ప్రదేశాన్ని ప్రారంభించారు. కూటమి నాయకులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల పరిసరాలను కూటమి నాయకులు ప్రభుత్వ అధికారుల తో కలిసి పరిశుభ్రం చేశారు పాఠశాలను పరిశీలించారు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరుఇంటి ముందు ఉన్న డ్రైనేజీ రహదారిని వారు పరిశుభ్రపరచుకోవాలని ప్లాస్టిక్ వాడటం వల్ల అనేక రకమైన వ్యాధులు వస్తున్నాయనిప్రజలు ప్లాస్టిక్ ను ఉపయోగించకూడదని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో తడి పొడి వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నగడ్డ సుబ్బారాయి చౌదరి, సీనియర్ తెలుగుదేశం నాయకులు సురపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ సొసైటీ అధ్యక్షులు గార పట్టి రామకృష్ణ, చావా శ్రీనివాస్ బిజెపి నాయకులు బి ముత్యాలరావు పి మురళీకృష్ణ, జనసేన పట్టణ మహిళ అధ్యక్షురాలు కె నవ్య లయన్స్ క్లబ్ అధ్యక్షులు జయరాజు తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు మురమళ్ళ సత్యనారాయణమూర్తి కొప్పాకు జవహర్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రెండవ రోజూ కొనసాగిన దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ కార్డ్ 2.0తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ అన్నారు. ఏపీ దస్తావేజులేఖర్ల సంఘం పిలుపు మేరకు చోడవరం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద రెండవ రోజైన శనివారం దస్తావేజులేఖర్ల సంఘం పెన్ డౌన్ చేపట్టి నిరసనలు తెలిపారు. ఈ మేరకు చోడవరం తాలూకా సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ మాట్లాడుతూ నూతన విధానంలో ఓటిపి ల వల్ల, డాక్యుమెంట్ సబ్మిట్ చేసిన తరువాత ఎడిట్ ఆప్షన్ లేకపోవడం వలన తరచూ పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ ఓటీపీ విధానం వల్ల అనేక సైబర్ నేరాలు జరిగే అవకాశం వుందని, వినియోగదారులు భయపడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 15 తేదీ నుండి పెన్ డౌన్ కార్యక్రమం చేస్తుండగా వారికి మద్దతుగా ఏ.పి. రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్, గౌరవాధ్యక్షులు సీతారామయ్య, వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి చంద్రశేఖర్, సెక్రటరీ శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీ రామారావు, శ్రీనివాసరావు నారాయణరావు, వార్డు మెంబెర్ సంతోష్ , కామిరెడ్డి నాయుడు, శ్యామ్ పాల్గొన్నారు.



## జోగాపూర్ లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ ఎంపీపీస్ లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందోత్సాహలతో వేడుకలలో పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధ ఉపాధ్యాయులు కిషన్ వెంకటేశ్వర్లు రవి లింగంపేట ఉపాధ్యాయులు విద్యార్థులు బతుకమ్మ నిర్వహించుకున్నారు నిర్వహించుకున్నారు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## జోగాపూర్ లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ ఎంపీపీస్ లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందోత్సాహలతో వేడుకలలో పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధ ఉపాధ్యాయులు కిషన్ వెంకటేశ్వర్లు రవి లింగంపేట ఉపాధ్యాయులు విద్యార్థులు బతుకమ్మ నిర్వహించుకున్నారు నిర్వహించుకున్నారు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత సర్పంచ్ సూర్యనారాయణ

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ పై అందరూ బాధ్యతగా వహించాలని జి కొత్తపల్లి సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం సచివాలయ పరిధిలో ఆయన మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ఒక మొక్కను తొలగించేందుకు చూస్తే పది మొక్కలు నాటే విధంగా బాధ్యత వహించాలని అప్పుడే పర్యావరణం బాగుంటుందన్నారు. పర్యావరణం బాగున్నప్పుడే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండగలరని ఈ దిశలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పట్నాల గోపి సచివాలయ సిబ్బంది ఎంపీటీసీ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.




## నేడు సూర్యగ్రహణం భారత్‌లో కనిపించని ప్రభావం

**హైదరాబాద్,సెప్టెంబర్20నీలగిరి వార్త ప్రతినిధి**

:సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పిత్రు అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఆదివారం సర్వ పిత్రు అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుంది. సెప్టెంబర్ 22న ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుంది. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం సూతక కాలం అది ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావాలి. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్

**నీలగిరి వార్త**

లలిత నివాస్ గాంధీనగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో జరిగిన యునైటెడ్ ఏపీ రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు భూకబ్జా నిషేధ ట్రిబ్యునల్ చైర్మన్ దివంగత జస్టిస్ పి యల్ ఎన్ శర్మ గారి 1వ సంవత్సరం వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, హిందూ ధర్మ రక్ష ఫౌండర్ గౌ/శ్రీ డా. చికోటి ప్రవీణ్ గారు

అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.



## జోగాపూర్ లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ ఎంపీపీస్ లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందోత్సాహలతో వేడుకలలో పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధ ఉపాధ్యాయులు కిషన్ వెంకటేశ్వర్లు రవి లింగంపేట ఉపాధ్యాయులు విద్యార్థులు బతుకమ్మ నిర్వహించుకున్నారు నిర్వహించుకున్నారు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## గోవాడ లో భారీ అన్న సమారాధన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలం లోని గోవాడ మేజర్ పంచాయతీలో శనివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకున్న ప్రముఖుల్లో చోడవరం సీఐ అప్పలరాజు ఎస్ఐలు ఉన్నారు. చోడవరం చుట్టుపక్కల గ్రామాలకు దీటుగా గోవాడలో వినాయక నిమజ్జనం భారీ స్థాయిలో పండుగ వాతావరణంలో జరపడం ఇక్కడ సాంప్రదాయం.



## డీసీసీబీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

స్థానిక డిసిసిబి బ్రాంచి పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇంచార్జి కోన తాతారావు, సి.ఈ.ఓ. డి.వి.ఎస్. వర్మ స్వర్ణ ఆంధ్రా - స్వచ ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా శనివారం చోడవరం బ్రాంచ్ పరిశుభ్రతను పరిశీలించి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చోడవరం బ్రాంచ్ 170 కోట్లు టర్నోవర్ చేరుకున్న సందర్భం గా మేనేజర్ కె. శ్రావణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ జి.రవితేజ లను సిబ్బందిని అభినందించారు. రైతులకు ఎంతో ఉపయోగ పడే పంట రుణాలు, దీర్ఘకాలిక ఇతర రుణాలను రైతాంగానికి అవసరమైన మేర పంపిణీ చేస్తున్నందుకు అభినందించారు. 2026 మార్చికి బ్రాంచ్ టర్నోవర్ 200 కోట్లు చేరుకోవడానికి దిశా నిర్దేశం చేశారు.

అనంతరం చోడవరంలో ప్రసిద్ధి చెందిన స్వయంభూ వినాయకుడిని వారు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం పిఏసిఎస్ అధ్యక్షుడు గూనూరు మూలు నాయుడు పాల్గొన్నారు.

